

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 208 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 6 డిసెంబర్ 2025 | వెల : 4/-

# రికార్డ్ బ్రేక్..



**నాలుగు రోజుల్లో రూ. 600 కోట్ల సేల్స్**


**గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం**

**నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి.**

**రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు..**

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో చలి వాతావరణం జనాల్ని ముప్పుతిప్పలు పెడుతుతోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, చలి వాతావరణంలోనూ మద్యం ప్రియులు వెనక్కుతగ్గటం లేదు. చిల్డ్ బీర్లు తాగి ఎంజాయ్ చేస్తున్నారు. నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది నాలుగు రోజుల్లో 4.26 లక్షల కేసుల బీర్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయి. - మిగతా3లో



## శాంతిపక్షానే భారత్..

- పుతిన్‌కు మోదీ స్పష్టీకరణ
- తటస్థంగా కాదు.. శాంతి వైపు ఉన్నాం
- ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుంది
- దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉంది
- చర్చల, దౌత్యం ద్వారా ఉక్రెయిన్ సంక్షోభానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని
- ఆ సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నాం
- ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం

## మీరు ఆశీర్వదిస్తే

# ఢిల్లీని ఢీకొడతా

- మోదీ ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదు
- మళ్లీ అబద్దాలు చెబుతున్నారు..
- వైఎస్సార్ హయాంలో పేదలకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించారు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం 4 లక్షల50 వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మంజూరు చేసింది
- పేదల ఆత్మ గౌరవాన్ని పెంచడానికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం



వరంగల్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతానని హెచ్చరించారు. తనకు వయస్సు ఉందని, ఓపిక ఉందని కేంద్రాన్ని నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నర్సంపేటలో సీఎం పర్యటించారు. రూ.508 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అన్నోళ్లు ఇంట్లో పండుకోక మళ్లీ అబద్దాలు చెబుతూ తిరుగుతున్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారు. అభివృద్ధి జరగాలంటే మంచి - మిగతా3లో



## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం

- మావోయిస్టుల సంచలన లేఖ
- హిడ్మాది పక్కా హత్య అని మావోయిస్టుల లేఖ
- దేవ్ జీ సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన పార్టీ
- విజయవాడ వ్యాపారుల వల్లే హిడ్మా హత్య జరిగిందని వెల్లడి



## మమ్మల్ని క్షమించండి

- డిసెంబర్ 10 నుంచి యథావిధిగా సర్వీస్‌లు..!
- 'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం.
- ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు
- ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ కీలక ప్రకటన

# మల్లా మన ప్రభుత్వమే వస్తది



- అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు.. కష్టాలకు వెరవకూడదు
- " మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి
- కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు
- తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి
- అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె "

హైదరాబాద్

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలిపారు. స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని అన్నారు. దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు కుల వృత్తులకు తాము అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి అమలు చేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటు అందించాయని పేర్కొన్నారు. దార్శనికతతో తాను - మిగతా3లో




### కోకాపేట నియోపోలిస్ భూములతో

## హెచ్ఎండీఏకు కాసుల వర్షం

**నేడు పూర్తయిన నాలుగో విడత వేలం**

**హెచ్ఎండీఏకు సమకూరిన రూ.3,862 కోట్ల ఆదాయం**

**ఎకరా రూ.77.75 కోట్లు పలికిన గోల్డెన్ మైల్ స్థలం**

హైదరాబాద్

హైదరాబాద్ శివారు ప్రాంతమైన కోకాపేటలోని నియోపోలిస్ భూముల నాల్గవ విడత వేలం ప్రక్రియ ముగిసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నియోపోలిస్‌లోని 15, 16, 17, 18, 19, 20 ప్లాట్‌లలోని భూములను నాలుగు విడతలుగా వేలం వేసింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.3,862 కోట్ల ఆదాయం సమకూరింది. నియోపోలిస్ స్థలాలకు అధిక డిమాండ్ ఉండటంతో వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు పోటీపడి భూములను దక్కించుకున్నాయి. శుక్రవారం జరిగిన వేలంలో 1.98 ఎకరాల - మిగతా3లో



## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

- బిల్లుకు లోక్ సభ ఆమోదం
- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

# శాంతిపక్షానే భారత్



**న్యూఢిల్లీ:** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరిం చుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ సపోర్ట్ ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు.

### ఇంధన భద్రత కీలకం


భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు.

కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

### ఒకే కారులో మోదీ-పుతిన్.. ప్రపంచానికి స్ట్రాంగ్ మెస్సేజ్.

రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. ఈ పర్యటనపై ప్రపంచ దేశాలు ఎంత దృష్టి సారించాయో అనడానికి ఇదే నిదర్శనం. ఈ క్రమంలో ఒక ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలుదేరేటప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ఇద్దరు ప్రపంచ నాయకులు ఇలా కలిసి ప్రయాణించడం అనేది భారత్-రష్యా స్నేహబంధం ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతోంది. ఇద్దరు నాయకులు ఒకే వాహనంలో ప్రయాణించడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత బంధాన్ని, దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం సందర్భంగా కూడా మోదీ, పుతిన్ ఒకే వాహనంలో ప్రయాణించారు. ఆ సమయంలో అమెరికా భారత్‌పై భారీగా టారీఫ్స్ విధించింది. అటువంటి తరుణంలో మోదీ-పుతిన్ ఒకే కారులో వెళ్లడం.. ప్రపంచ దేశాలకు సరికొత్త సంకేతాన్ని పంపించినట్లు అయ్యింది. చైనాలో పుతిన్ కారు ముందు వెళ్లగా దానిని మోదీ కారు అనుసరించింది. కానీ ఇప్పుడు మాత్రం ఇద్దరు నాయకులు ప్రయాణించిన టయోటా ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్లగా.. దానిని పుతిన్ కారు అనుసరించడం గమనార్హం.

# 87 లోన్ యాప్స్ తొలగింపు




**న్యూఢిల్లీ :** కరోనా తర్వాత సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. లక్షల మంది ఉద్యోగులు కోల్పోవడం, ఉపాధి తగ్గిపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుంది. ఇందుకోసం అప్పులు చేయాల్సి వస్తోంది. బయట అప్పులు దొరకడం కష్టం కావడంతో సామాన్యులు ఆన్‌లైన్ లోన్ యాప్స్‌ను ఆశ్రయిస్తున్నారు. వీటిల్లో అధిక వడ్డీ, సర్వీస్ ఛార్జీల రూపంలో వేలకు వేలు వసూలు చేస్తున్నా దిక్కుతోచని పరిస్థితుల్లో డబ్బులు తీసుకుంటున్నారు. ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా సెకన్లలోనే డబ్బులు అకౌంట్లో పడుతుండటంతో లోన్ యాప్స్‌కు ఆదరణ పెరుగుతోంది. కానీ తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో రుణ దాతలను లోన్ యాప్స్ నిర్వహాకులు బ్లాక్‌మెయిల్ చేయడం, వేధించడం లాంటివి చేస్తున్నారు. వీరి బాధ తట్టులేక ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు కూడా ఉన్నారు. ఈ క్రమంలో లోన్ యాప్స ఆగడాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 87 అక్రమ లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. డేటా దుర్వినియోగంతో పాటు మోసం, వేధింపులకు పాల్పడుతున్నారనే కారణంతో వాటిపై నిషేధం విధించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని 2000లోని 69ం సెక్షన్ల ఆధారంగా బ్యాన్ విధించినట్లు తెలిపింది. ఈ విషయాన్ని కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లోకసభలో అధికారికంగా ప్రకటించారు. బ్యాన్ చేసిన వాటిల్లో ఆర్‌బీఐ అనుమతితో నడుస్తున్న యాప్‌లు కూడా ఉన్నాయి. బలవంతంగా రుణ దాతల నుంచి వసూలు చేయండం, దోపిడీకి పాల్పడటంతో ప్రజల ఆందోళనలను తొగించేందుకు అక్రమ కార్యకలాపాలకు పాల్పడే యాప్‌లను తొలగించారు. నిరంతరం లోన్ యాప్‌లపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మల్హోత్రా తెలిపారు. లోన్ యాప్స్‌పై కంపెనీల చట్టం 2013 ప్రకారం విచారణ, ఖాతాల తనిఖీ, వివరణాత్మక దర్యాప్తులతో సహా చర్యలు క్రమం తప్పకుండా తీసుకుంటామని వివరించారు. కంపెనీల చట్టం, 2013 కింద ఏదైనా ఉల్లంఘించినట్లు నిరూపితమైతే చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని నొక్కి చెప్పారు.

# మళ్లీ ఉగ్రవాద దాడులు.. దేశం లో హైఅలర్ట్

**న్యూఢిల్లీ :** దేశంలో ఉగ్ర కార్యకలాపాలు చాపకింద నీరులా పెరుగుతున్నాయి. వేర్వేరు ఘటనలు వరుసగా బయటపడుతున్నాయి. అయితే అన్ని ఘటనలకూ ఒకే లింక్ ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 6 లేదా జనవరి 26 తేదీలను లక్ష్యంగా ఉగ్రవాద విజృంభణలు సాగుతున్నట్లు తెలుస్తోంది. బెంగాల్ నుంచి గుజరాత్ వరకు, ఢిలీ, కశ్మీర్, ఫరీదాబాద్, రాజస్థాన్ వంటి ప్రాంతాలలో పేలుళ్ల కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాద కార్యకర్తలు విడివిడిగా ఉన్నా, ఉత్తర భారతదేశంలో భారీ అగ్ని సృష్టించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. అల్ ఫలా యూనివర్సిటీ పరిధిలో ఉగ్ర డాక్టర్లు ఇస్తున్న సమాచారంతో ఇంటలిజెన్స్, పోలీసులు, భద్రతాదళాలు ఉగ్ర లింకులు, ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నవారి కోసం వెతుకుతున్నారు. సారంపూర్‌లో జైష్ ఎ మహ్మద్ మహిళా విభాగాన్ని నిర్వహించే ఉగ్ర మహిళా డాక్టర్ పట్టుబడింది. నూహూ ప్రాంతంలో ఉగ్రులకు అవాంతరం కల్పించేవారు అడ్వకేట్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, మత బోధకులు కూడా ఉన్నారు. గుజరాత్‌లో రిసిన్ అనే విష పదార్థాలను ఆహార, ప్రసాదాలపై కలిపే ప్రయత్నం జరిగింది. రాజస్థాన్‌లో నంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా పట్టుకున్న వాహనంలో 981 జిలిటెన్ స్టిక్స్, 93 డిటోనేటర్స్, పీజ్ వైర్లు, టైమర్లు కనుగొన్నారు. అల్ ఫలా యూనివర్సిటీ పరిధిలో 2,900 కిలోల పేలుడు పదార్థాలు దొరికాయి. ఒక ఉగ్రవాది పేలుడు పదార్థాలు తరలిస్తూ ఢిల్లీ ఎర్రకోట వద్ద పేల్చుకున్నాడు. ఈ ఉగ్ర కార్యకలాపాలకు పాకిస్తాన్ ఐఎస్ఐ సపోర్ట్ చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. తుర్కీ, ఖతర్ వలె దేశాల పేర్లతో ఐఎస్ఐ హ్యాండిల్ చేస్తోంది. బంగ్లాదేశ్ మద్దతులో కూడా ఉగ్రవాద చర్యలు పెరుగుతున్నాయి. అందరి లక్ష్యం డిసెంబర్ 6 లేదా జనవరి 26 దేశంలో విధ్వంసం సృష్టించడమే అని తెలుస్తోంది. రాజస్థాన్‌లో ఒసామా ఉమర్, ఖాసీం మౌలానా వంటివారు యువతను ఉగ్రవాద వైపు మళ్లిస్తున్నారు. మహారాష్ట్ర గ్రామాల పేర్ల మార్పు, హైదరాబాద్ నుంచి బిహార్‌కు పేలుడు సరుకుల రవాణా వంటి సంఘటనలు దేశంలో వివిధ చోట్ల ఉగ్రమూలాలకు ఆధారం.



## మమ్మల్ని క్షమించండి..



ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. వందల సంఖ్యలో సర్వీస్‌ల రద్దుతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్న వేళ.. కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ కీలక ప్రకటన చేశారు. ఊహించని అంతరాయానికి తమను క్షమించాలని కోరిన ఆయన.. శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు చేశామని వీడియో మెసేజ్ విడుదల చేశారు. 'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం. అప్పటి నుంచి ఈ పరిస్థితి మరింత జఠిలంగా మారింది. డిసెంబర్ 5, శుక్రవారం మాత్రం సర్వీస్‌లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఒక్కరోజే 1000కి పైగా విమానాలను రద్దు చేశాం. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందుకు నా తరఫున, మా సంస్థ ఇండిగో తరఫున మీఅందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నా. సర్వీస్‌లు ఆలస్యంగా నడవడం, పలు విమానాలు రద్దు కావడంతో చాలామంది కష్టాలు పడుతున్నారు. ఇండిగోలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి కనీసం పది రోజులు పట్టేలా ఉంది. డిసెంబర్ 10-15 వరకూ సర్వీస్‌లు యథావిధిగా నడిచే అవకాశముంది' అని పీటర్స్ పేర్కొన్నారు.

### కంట్రోల్ రూమ్ నంబర్లు ఇవే

విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభం, విమానాల రద్దుతో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పలు విమానాశ్రయాల్లో వందలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్న వేళ సమస్య మూలాలు తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. అంతేకాదు ప్రయాణికులు, వారి ఆత్మీయుల సౌలభ్యం కోసం 24ఐ7 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. దేహాల నివృత్తి కోసం 011-24610843, 011-24693963, 096503-91859 నంబర్లకు డయల్ చేయాలని సూచించింది. ఇండిగో సంక్షోభం ఫలితంగా.. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లే అన్ని దేశీయ విమానాలు ఇవాళ అర్ధరాత్రి వరకూ రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సంపౌర విమానయాన సంస్థ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ విమానాల సర్వీస్‌లను క్రమబద్దీకరించడంపై గురి పెట్టింది. ఇండిగోలో నెలకొన్న సంక్షోభంతో విమాన టికెట్ ధరలకు రెక్కలొచ్చాయి. ఇతర విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీంతో ప్రయాణికుల విమాన ప్రయాణం మరింత భారంగా మారింది. ఇవాళ ఢిల్లీ-ముంబై, ముంబై-ఢిల్లీ మార్గంలో విమాన టికెట్ ధర ఏకంగా రూ.60 వేలుగా (రౌండ్ ట్రిప్) ఉంది. అదే వన్‌వే అయితే రూ.35,000గా చూపిస్తోంది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఇది ఒకటి. దీంతో విమాన టికెట్ ధరలను విమానయాన సంస్థలు భారీగా పెంచాయి.

## పాన్ మసాలాపై కొత్త సెస్సు..



పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం



మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిపై ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సంచలన విషయాలు వెల్లడించింది. కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో విడుదల చేసిన ఓ లేఖలో, హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదని, అది పక్కా ప్రణాళికతో చేసిన హత్యేనని ఆరోపించింది. హిడ్మా ఆచూకీని దేవ్ జీ పోలీసులకు చెప్పారన్న వార్తలను పార్టీ తీవ్రంగా ఖండించింది. "దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు. వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పారనేది పూర్తిగా అవాస్తవం" అని లేఖలో స్పష్టం చేశారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులు కారణమని, వారిలో అడవి నుంచి బయటకు వచ్చిన కోసాల్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. అతనితో పాటు విజయవాడకు చెందిన ఓ కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ ఉన్నారని ఆరోపించారు. చికిత్స నిమిత్తం అక్టోబర్ 27న హిడ్మా సదరు కలప వ్యాపారి ద్వారా విజయవాడకు వెళ్లాడని, ఈ సమాచారం పోలీసులకు చేరడంతోనే హిడ్మాతో సహా 13 మందిని పట్టుకుని హత్య చేశారని మావోయిస్టు పార్టీ తెలిపింది. ఈ హత్యలను కప్పిపుచ్చుకునేందుకే మారేడుమిల్లి, రంపచోడవరం ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్ జరిగినట్టు కట్టుకథ అల్లారని ఆరోపించింది. ఇది కేవలం ఏపీ పోలీసుల ఆపరేషన్ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ అని లేఖలో పేర్కొంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళతామని శపథం చేస్తున్నట్లు మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది.

# కస్టడీలో మానవ హక్కుల పరిరక్షణ

**భారతదేశంలో కస్టోడియల్ హింస సవాల్**
**న్యాయమూర్తి గుబ్బ ప్రభాకర్ వెల్లడి...**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 05 (జర్నలిస్ట్ డైరీ)** :డిసెంబర్ 10న జరుపుకునే మానవ హక్కుల దినోత్సవం, ప్రపంచ దేశాలు మానవ గౌరవాన్ని కాపాడే తమ వాగ్దానాన్ని తిరిగి పరిశీలించుకునే రోజు. ఇది ఒకవైపు పురోగతిని స్మరించుకునే సందర్భం, మరోవైపు మన వైఫల్యాలను నిష్పాక్షికంగా అంగీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేసే, అత్యంత భావోద్వేగపూరిత మైన రోజు. భారతదేశంలో ఈ రోజు ఉదయం వెలిగే సమయంలోనే, అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన కస్టోడియల్ వైలెన్స్ అనే నల్లని నీడ వెంటాడుతుంది. చట్టాన్ని అమలు చేయాల్సిన వారే, తమ కస్టడీలో ఉన్న వ్యక్తులపై హింసకు పాల్పడితే, ప్రజలు–రాష్ట్రం మధ్య నమ్మకం పూర్తిగా దెబ్బతింటుంది.

**భారత రాజ్యాంగం స్వేచ్ఛ వ్యక్తిగౌరవానికి పునాది**

భారత రాజ్యాంగం వ్యక్తిగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలపై నిలిచి ఉంది. జైల్లో ఉన్న వారికీ కూడా ఇవే హక్కులు వర్తిస్తాయని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుంది. ఆర్టికల్ 21 – జీవన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు – భారతీయుడైనా కానివాడైనా అందరికీ వర్తిస్తుంది. సుప్రీంకోర్టు తన అనేక తీర్పుల్లో మానవ గౌరవంతో జీవించే హక్కు, హింస, క్రూరత్వం, అమానుష వైఖరీ నుంచి రక్షణ వంటి అంశాలను ఆర్టికల్ 21 పరిధిలోకి చేర్చింది.ఇవి పోలీస్ యంత్రాంగం దుర్వినియోగాన్ని నిరోధించే మొద టి ఆయుధాలు.అలాగే, ఆర్టికల్ 20(1) చట్టం అమల్లోకి రాకముందు శిక్ష విధించరాదు. ఆర్టికల్ 20(3) స్వీయసాక్ష్యం ఇచ్చేందుకు బలవంత పెట్టరాదు.ఇవి కేవలం చట్టపరమైన విషయాలని మాత్రమే అనకూడదుబీ పోలీసులు విచారణల్లో హింసను ఆపేందుకు పునాది పాయింట్లు. కస్టోడియల్ హింస, యూడీహెచ్ఆర్, ఐసీసీపీఆర్ వంటి అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధం. భారతదేశం వీటి భాగస్వామి అయినప్పటికీ, యూఎన్ కన్వెన్షన్ అగైన్స్ట్ టార్చర్ ను ఇంకా ఆమోదించలేదు.

**భయానక గణాంకాలు కస్టోడియల్ మరణాల వాస్తవికత**
**రాజ్యాంగ రక్షణలు ఉన్నప్పటికీ, వాస్తవాలు భయంకరంగా ఉన్నాయి.**

2023–24 కాలంలో న్యాయ కస్టడీలో 2,346 మరణాలు, పోలీస్ కస్టడీలో 160 మరణాలు చోటు చేసుకున్నాయి. ఇవి ఎన్ హెచ్ఆర్సీ అందుకున్న రిపోర్టుల్లో ఉన్నాయి. ప్రతి సంఖ్య వెనుక ఒక ప్రాణం ఉంది. 2025లో తమిళనాడు లో అజిత్ కుమార్ అనే యువకుడు విచారణ సమయంలో ఎదుర్కొన్న హింస వల్ల మరణించా డనే ఆరోపణ దేశాన్ని కుదిపేసింది. “తృతీయ డిగ్రీ” హింస ఇప్పటికీ పోలీస్ స్టేషన్లలో కొనసాగు తుందనడానికి ఇది నిదర్శనం. మన జైళ్లలో పెద్ద భాగం అండర్‌ట్రయల్స్తో నిండి ఉండటం అసలు సమస్యను మరింత భయంకరంగా చేస్తుంది. చట్టపరంగా నిర్దోషులైన వ్యక్తులు కస్టడీలో హింసకు గురయ్యే ప్రమాదంలో ఉంటారు.

**కస్టోడియల్ హింస కొంతమందిలోని చెడు కాదు, వ్యవస్థపరమైన పాడు..**

ఇది కొంతమంది చట్టాన్ని తమ చేతులోకి తీసుకునే పోలీసుల వల్ల మాత్రమే కాదు, మొత్తం వ్యవస్థలో ఉన్న లోపాల వల్ల కూడా జరుగుతుంది. అందులో **ప్రధానమైనది:** అనాగరికతకు రక్షణ. బీఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ 218 ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగిని శిక్షించాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి అవసరం. ఇది అధికార దుర్వినియోగంపై చర్యలు తీసుకోవడాన్ని కష్టతరం చేస్తోంది. న్యాయవ్యవస్థ చేసిన కీలక జోక్యాలు న్యాయవ్యవస్థ పలు సందర్భాల్లో కార్యనిర్వాహక లోటు పూరించింది. అరెస్ట్ కస్టడీపై 11 తప్పనిసరి మార్గదర్శకాలు (అరెస్ట్ మెమో, బంధువులకు సమాచారం, వైద్య పరీక్షలు మొదలైనవి) కస్టడి మరణం బాధ్యత పూర్తిగా రాష్ట్రానిదని ప్రకటిం చింది బాధిత కుటుంబానికి పరిహారం తప్పనిసరి దేశవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో లు తప్పనిసరి అని ఉద్ఘాటించారు. అయితే అమలు మాత్రం నామమాత్రమే. విచారణలు ఇంకా వాంగ్మూల ఆధారితం కాకుండా సాక్షాదారితము కావాల్సిన అవసరం ఉంది. కస్టోడియల్ హింస నిర్మూలనకు



అవసరమైన చర్యలు

**1. ప్రత్యేక యాంటీ–టార్చర్ చట్టం**

2017లో లా కమిషన్ సూచించినట్లుగా ఆమోదిం చి టార్చర్‌ను క్రిమినల్ నేరంగా ప్రకటించే చట్టం అవసరం.

**2. విధినిర్వహణలో పారదర్శకత**

కస్టోడియల్ మరణాలపై విధిగా న్యాయ విచారణలు అమలు, ఫుటేజ్ భద్రపరచడం స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థలు

**3. పోలీస్ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు**

మానవ హక్కులపై శిక్షణ “హింస ఆధారిత విచారణ” నుంచి బయటపడటం శాస్త్రీయ విచారణ పద్ధతుల ప్రోత్సాహం బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంపొందించడం బాధితులకు లీగల్ ఎయిడ్ సపోర్ట్ ముగింపు మానవ హక్కుల దినోత్సవం మనకందరికీ ఇచ్చే సందేశం.. కస్టోడియల్ హింస మన రాజ్యాంగ వాగ్దానానికి వ్యతిరేకం. ఇది మనమంతా కలసి తుడిచివేయ డానికి చేయాల్సిన ప్రజాస్వామ్యపూరిత పోరాటం.. రాష్ట్ర హస్తాల్లో ఉన్న ప్రాణాలు అత్యంత విలువైనవి.న్యాయాన్ని అమలు చేసే వారు, చట్టానికే విరుద్ధంగా ఉండకూడదు.ఈ మానవ హక్కుల దినోత్సవం, “మన చేతుల్లో ఉన్న ప్రతి ప్రాణయమన రాజ్యాంగ గౌరవం” అనే అచంచల వాగ్దానంగా నిలవాలి...

# చివరి రోజు హోరాహోరీగా నామినేషన్లు







**ముగిసిన ‘మూడో విడుత’నామినేషన్ల స్వీకరణ**

**సంగారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)** మూడో విడుత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం శుక్రవారం ముగిసింది. సంగారెడ్డి జిల్లా కంగ్రి మండల పరిధిలోని తుర్కవడ గావ్,రాజారాం తాండ, నాగూర్–కె, నాగూర్–బి పలు గ్రామాలలో చివరి రోజున నామినేషన్ ప్రక్రియ హోరాహోరీగా జరిగింది. గత రెండ్రోజుల్లో అంతంగానే నామినేషన్లు రాగా,చివరి రోజున భారీగా దాఖలయ్యాయి. అభ్యర్థులు పోటెత్తడంతో ఆయా కేంద్రాలు కిటకిటలాడాయి. పలుచోట్ల సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత కూడా చాలా మంది క్యూలో ఉండడంతో వారికి టోకెన్లు ఇచ్చిన అధికారులు పొద్దుపోయే వరకు స్వీకరణ ప్రక్రియ కొనసాగడంతో నామినేషన్ల కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. తుర్కవడగావ్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీలు నామినేషన్ వేశారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున తుర్కవడగావ్ గ్రామపంచాయతీ నుంచి ఔరాది శరణప్ప నామినేషన్ వేశారు.స్థానిక సమరంలో రసవత్తర పోటీ నెలకొంది.

# తూకంలో తేడాలు... భగ్గుమంటున్న అన్నదాతలు

**హైదరాబాద్ :** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని చెప్తున్న మరోవైపు అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిస్తామని భరోసా ఇచ్చిన కార్యాచరణ లో మాత్రం అమలు చేయడం లేదు. సకాలంలో రైతుల ధాన్యానికి తూకం జరగకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని ఎండలో ఆరబోసాం.. తూకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యానికి సకాలంలో తూకం జరుగకకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.15 రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబోసుకొని కూర్చున్నా ధాన్యానికి తూకం వేయడం లేదు. స్థానిక సింగిల్ విండో అధికారులు ఏమాత్రం పట్టనట్టు వివరిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని రైతులు బోరుమంటున్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చింది కానీ సకాలంలో రైతుల ధాన్యానికి తూకం వేయడం లేదు.అధికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారే కానీ రైతుల పరిస్థితిని పట్టించుకోవడంలేదని వారు మండి పడుతున్నారు. తాడ్వాయి మండలంలోని నందివాడ, కృష్ణాజివాడి, బ్రాహ్మణపల్లి, తాడ్వాయి గ్రామాల్లో రైతులు కల్లాల్లో దాన్యాన్ని ఆరబోసి తూకం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అధికారులు సకాలంలో స్పందించి వెంటనే తూకం వేయాలని రైతులు కోరుతున్నారు. తమ ధాన్యాన్ని ఆరబోసుకొని తూకం కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు వచ్చి తమ ధాన్యానికి తూకం వేస్తారని ఆరాటపడుతున్నారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో అధికారులు తూకం వేసిన ధాన్యాన్ని తరలించడం లేదు. దీంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళలో ధాన్యం వద్దకు వెళ్లి అక్కడే పడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని తూకం వేసి ఇక్కడి నుంచి తీసుకువెళ్లాలని రైతులు కోరుతున్నారు. అధికారులు ధాన్యానికి తూకం వేసిన తీసుకువెళ్లడం లేదు. తూకం వేసి ఎనిమిది రోజులు అవుతుంది. దాన్యాన్ని ఇక్కడి నుంచి తీసుకువెళ్లడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే ధాన్యాన్ని ఇక్కడి నుంచి తరలించాలి.=

## మీరు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతా..

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్‌ను ఎన్నుకోండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్వార్టర్‌కో, హాఫ్‌కో, ఫుల్లుకో ఓటు వేయొద్దు. ఎన్నికల్లో పైసలు ఖర్చు చేయొద్దు, ప్రజల మనసుతో గెలవాలి. గ్రామాల్లో ఉండే యువకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేయండి. గ్రామాల్లో సర్పంచులు మంచోళ్లను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎనాడైనా ఆలోచించారా..? తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలన్నా ఆలోచన కేసీఆర్‌కు రాలేదు. మార్చి 31వ తేదీలోపు వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం. గడీల పాలనను ప్రజలు కూలగొట్టారు. పదేళ్లలో గత పాలకులు మాత్రమే భారీగా ఆస్తులు సంపాదించారు. వాళ్లు ఆకాశానికి ఎదిగారు తప్ప.. ప్రజలను పట్టించుకోలేదు. వరి పండించండి.. ప్రతిగింజ మేం కొంటాం. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో అందజేసిన తెలంగాణను.. కేసీఆర్ అప్పులపాలు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందజేశాం. వచ్చే ఏప్రిల్‌లోపు నర్సంపేటకు 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం..**

‘హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. రేషన్ ఇవ్వాలంటే గజ్వేల్‌లో ఫాంహౌస్ రాసిచ్చినట్లుగా కేసీఆర్ ఫీలయ్యారు. కోటి పది లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మూడు కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. ఏపీ కంటే అధికంగా వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారు కానీ రైతులకు 24గంటల విద్యుత్ ఇస్తున్నాం. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వరి పండించాలని చెప్పాం. ప్రపంచానికే పౌరుషాన్ని చాటిన వీరవనితలు సమ్మక్క – సారలమ్మ. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నాం. ఏ ఊళ్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారో అక్కడే బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి... మేము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దగ్గర ఓట్లు అడుగుతాం. తరతరాలుగా కుల వృత్తుల బతుకులు మార్చలేదు... చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తు మార్చుతుంది’ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం..**

ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరలు అందిస్తున్నాం. కోటిమంది ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం. ఇందిరమ్మ చీరలకు ఎంత ఖర్చయినా భరిస్తాం. త్వరలో మహిళల ఉత్పత్తులు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేసేలా చర్యలు చేపడతాం. పేదబిడ్డలకు నాణ్యమైన చదువు అందించే బాధ్యత మాది. త్వరలోనే 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తాం. నిరుద్యోగులు బాగా చదవండి.. ఉద్యోగాలు సాధించండి. గ్రామాల్లో రాజకీయ కక్షలకు యువత బలికావొద్దు. గ్రామాల్లో రూ.20 వేల కోట్లతో రోడ్లు వేస్తున్నాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మల్లా మన ప్రభుత్వమే వస్తది

-మొదటిపేజీ తరువాయి

సీఎంగా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా తాను దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి, గ్రామస్తుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించిన కేసీఆర్ వారికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన గ్రామస్తులను గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాల పరిస్థితిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని, గ్రామస్తులు కేసీఆర్ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విద్యుత్, సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి కేసీఆర్ ముఖ్యమంత్రిగా అందించిన సహకారం, పల్లె ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేసిన నిధులు, గొల్ల కురుమ, ముదిరాజ్ బెస్త, గౌడ, పద్మశాలి సహా చాకలి, మంగలి సబ్బండ కుల వృత్తులకు, దళిత బహుజన గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం గురించి చర్చిస్తూ స్మరించుకున్నారు. క్రమం తప్పకుండా ఆసరా సహా సకల రకాల పింఛన్లు అందిన ఆర్థిక సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంత గొప్పగా ఫరిడవిల్లిందో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఒక గ్రామస్తుడు మాట్లాడుతూ%ొ% “సార్ తమరి హయాం మా పల్లెలకు సువర్ణ యుగం. ఇప్పుడేముంది సార్. గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్నయి. ఏదైనా.. పోగొట్టుకున్నంకనే అర్థమైతది.. సార్. మీరు వున్నప్పుడు తెల్వలె మీ విలువ.. ఇప్పుడు అర్థమైతాంది. మల్ల మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు.. మల్ల మీరే రావాలే.. వస్తరు.. కాంగ్రెస్ ప్రభుత్వంల ఇగ మాగ్గూడ రొండెండ్లకే సరిపోయింది సార్” అని అన్నారు. కాగా ఆయన వివరించినప్పుడు బాధతో పాటు నవ్వులు విరిశాయి. అందుకు సమాధానంగా మాట్లాడిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు.

” మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు. మల్లా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె ” అని గ్రామస్తులకు కేసీఆర్ సూచించారు. ” ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన పల్లె అభివృద్ధికి పాటుపడాలి. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు..” అని కేసీఆర్ తెలిపారు . జాతీయ, అంతర్జాతీయంగా పల్లెల ప్రగతి కోసం గొప్ప వ్యక్తులు చేసిన కృషి గురించి కేసీఆర్ వివరించారు. బంగ్లాదేశ్‌కు చెందిన సామాజిక ఆర్థికవేత్త, స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు స్ఫూర్తిదాత, ప్రొఫెసర్ యూనిస్‌తో పాటు మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల గురించి వారి కృషిని వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ పల్లెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ఎర్రవెల్లి గ్రామ సర్పంచ్ నారన్నగారి కవితా రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఆ గ్రామ ఉప సర్పంచ్ ఎడ్మ సబితా కరుణాకర్ సహా వార్డు మెంబర్లు, నర్సన్నపేట గ్రామ సర్పంచ్ గిలక బాల నర్సయ్య సహా ఇరు గ్రామాలకు చెందిన ప్రముఖులు సమావేశంలో హాజరయ్యారు. వారిని కేసీఆర్ ఘనంగా సత్కరించారు.

## కోకాపేట నియోపొలిస్ భూములతో హెచ్ఎండీఏకు కాసుల వర్షం

-మొదటిపేజీ తరువాయి

గోల్డెన్ మైల్ స్థలాన్ని సీఓఈయూఎస్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎకరాకు రూ.77.75 కోట్ల చొప్పున సొంతం చేసుకుంది. నాలుగు విడతలుగా నిర్వహించిన ఈ వేలం పాటలో హెచ్ఎండీఏ గత సంవత్సరం కంటే 87 శాతం అధికంగా ఆదాయం ఆర్జించింది.

## రికార్డ్ బ్రేక్..

-మొదటిపేజీ తరువాయి

ఇక, తెలంగాణ వ్యాప్తంగా మద్యం సేల్స్ రికార్డును బ్రేక్ చేశాయి. నాలుగు రోజుల్లోనే దాదాపు 600 కోట్ల రూపాయల మద్యం సేల్స్ జరిగాయి. డిసెంబర్ 1వ తేదీనుంచి 4వ తేదీ రాత్రి వరకు 578.86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి.

రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు..

2023–25 పాత మద్యం పాలసీ గడువు ఆదివారంతో ముగిసింది. ఈ రెండేళ్లలో మద్యం అమ్మకాలు ఊహించని విధంగా పెరిగాయి. గత రెండేళ్లలో 724 లక్షల కేసుల లిక్కర్, 960 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. పాతపాలసీ ప్రారంభమైన 2023 డిసెంబరులో ఏకంగా రూ.4,297 కోట్ల వ్యాపారం జరిగింది. అనంతరం 2024 జనవరి నుంచి డిసెంబరు వరకు రూ.37,485 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ

# బెల్లంపల్లిలో పోలీసులు విస్తృత తనిఖీలు



**ఎన్నికల నేపథ్యంలో నిఘా మరింత కఠినం..**
**టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్**

**బెల్లంపల్లి,డిసెంబర్05(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ ఈ తనిఖీలు చేపట్టారు.రైల్వే స్టేషన్ ప్రాంతం,ఏరియా కాల్‌టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వంటి రద్దీ ప్రదేశాల్లో వాహనాలను ఆపి పరిశీలించారు. ప్రయాణికులు, బైక్ రైడర్లు,ఆటో డ్రైవర్ల వివరాలను పోలీసులు నమోదు చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన వారికి సంబంధించి ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల నేపథ్యంలో చట్టస్వస్థత పరిరక్షణకు పోలీసులు అన్ని స్థాయిల్లో కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ఫలితాలు వెలువడే దాకా ప్రతిరోజూ పట్టణంలోని కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద చలనం గమనించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం,ఇతర అక్రమ వస్తువుల రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఈ డ్రైవ్ కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాత్రి వేళల్లో కూడా ప్రత్యేక పహారా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతలు సజావుగా ఉండేలా అన్ని విభాగాల సిబ్బందిని అలర్ట్‌లో ఉంచినట్టు ఎస్ఐ వెల్లడించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మన్నెగూడలో
# పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం






**రూరల్ సీఐ హనుక్ ఆధ్వర్యంలో**

**బెల్లంపల్లి,డిసెంబర్05(సూర్యరేఖ)** కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాలు, మంచిర్యాల డీసీపీ సూచనలు మేరకు బెల్లంపల్లి ఏసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బుధకలన్ గ్రామంలోని మన్నెగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ మాట్లాడుతూ...వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని గుడుంబా మరియు మద్యం విక్రయాలకు అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అసంఘటిత లేదా చట్టవిరుద్ధ చర్యల్లో పాల్గొనరాదని,గ్రామంలో ఏవైనా సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతం నిష్పక్షపాతంగా జరగాలనే ఉద్దేశ్యంతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ, బెల్లంపల్లి టౌన్ ఎస్ఐ,నెన్నెల్ ఎస్ఐ,తాళ్లగురిజాల ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టిని కాపాడుకుందాం








**ఘనంగా నేల దినోత్సవం**

**రాజేంద్రనగర్,డిసెంబర్05(సూర్యరేఖ)** నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ వరి పరిశోధన సంస్థలో ప్రపంచ సాయిల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెన్నై నుంచి రైతులు ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సభ్యులు వచ్చి మట్టి పరీక్ష గురించి తెలుసుకున్నారు.ఈ మేరకు శాస్త్రవేత్తలు చక్కగా రైతులకు పరీక్షలు చేసి చూయించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు పండిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునని శాస్త్రవేత్తలు సూచించారు.నేల పోషక విలువలు తెలుసుకోవడం ద్వారా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో ఆ పంటలు వేయాలన్నారు. అధిక దిగుబడులు వచ్చే పంటలను పండించాలన్నారు. భూసారం తగ్గినప్పుడు పంట దిగుబడి రాదన్నారు. పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందిస్తే నేల,వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్తు తరాలకు అనుకూలమైన పంటలను పండించడానికి నేలను అందించగలుతామని స్పష్టం చేశారు.పరిమితికి మించిన ఎరువుల వినియోగంతో నేలలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు.నేల చెడును అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.నేల చెడును సమర్థవంతంగా అరికడితేనే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు.పంటల సాగు సరళిని, సేంద్రియ ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగుపై రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం సుందరం బాబా,డాక్టర్ గోపినాధ్,సాయిల్ సైన్స్ హెడ్ డాక్టర్ విజయ్,డాక్టర్ మానస,టెక్నికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కులవ్యవస్థను ధిక్కరించిన ధీశాలి

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు.

## సంపాదకీయం

# కార్మిక చట్టాల ప్రక్షాళన నిజమెంత?

కొత్తగా ప్రారంభించిన టాల్కం పౌడర్ కంపెనీ యాడ్‌లాగా 29 కార్మిక చట్టాలు ముసలివైపోయాయి. కాబట్టి వాటి స్థానంలో ఈ నాలుగు కొత్త 'కోడ్'లను ముస్తాబు చేసినట్లు సర్కార్ వారి ప్రవచనాలను ప్రతిధ్వనిస్తున్నారు. దాని పొట్ట విప్పి చూస్తే లోపల ఎన్ని పురుగులున్నాయో, వారి వాదన ఎంత బోలైనదో తెలుస్తుంది. ప్రధాన విషయమేమిటంటే, "పాశ్చాత్య ఆలోచనలను" మోడీ సర్కార్ ప్రక్షాళన చేసిందని అధికారగణం చెప్పేది కేవలం 'మనువు' కోసమే! లేబర్ కోడ్‌లు అమలైన తర్వాతుండే మన పరిస్థితే నేడు పశ్చిమ దేశాల్లో, వాటికి పశ్చిమానున్న అమెరికాలో ఉండేది. ప్రజాస్వామ్య దేశాలని వాటికున్న "టాగ్‌లైన్" వల్లా, విస్తారంగా కార్మికులు పాల్గొనేలా చేయగలగడం వల్ల కొన్ని హక్కులు సాధించుకోగలుతున్నారు. నిలబెట్టుకోగలుగుతున్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వం చెప్పినట్లే వినాల్సి రావచ్చు. అంత మాత్రం చేత సాష్టాంగ పడాల్సిన పనిలేదు. ఇటువంటి ఒక 'వకాల్తాదారు' గురించి రెండు మాటలు. పాలకులతోపాటు ఇటువంటి ఛోటా, బడా అధికారులంతా కలిసి ఎంతోమంది కార్మికులకు కుతర్కం బోధిస్తున్నారు. మను ధర్మమనేది మనందరి ధర్మంగా అర్థం చేయించాలని చూస్తున్నారు. 1980 దశకం చివరిలో ఇద్దరు, ముగ్గురు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ఐఏఎస్ అధికారులైన లేబర్ కమిషనర్లు తమది కార్మికశాఖే గాని యజమానులశాఖ కాదని బల్లగుద్ది చెప్పి మరీ కార్మికుల పక్షాన నిలబడ్డ తీరు ఈ రచయిత సొంత అనుభవం. ఉదారవాద విధానాల రాకతో ఈ స్థితి లేకుండా పోయింది. మోడీ సర్కార్ 'పాశ్చాత్య ఆలోచనల'ను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందట! కార్మికోద్యమాల గురించి అలాంటి నిరక్షరాశ్యులైన అధికారులకు తెలుస్తుందని అనుకోలేం! చరిత్ర గురించిగాని, కనీసం భూగోళం గురించిగాని వీరికి తెలియకపోవడం మన ప్రారబ్ధం! పారిశ్రామిక విప్లవం తరువాత క్రమంగా ఆధునిక పరిశ్రమలు వెలిసింది ఐరోపాలోనే. అంటే మనకి పశ్చిమానే! తమ ఉపాధిని దెబ్బతీసే (కార్డింగ్) యంత్రాల విధ్వంచేసిన 'లుడ్డైట్' ఉద్యమం దాదాపు అర్ధశతాబ్దం పాటు కుదిపేసింది ఇంగ్లండ్‌ని! తమ సీఆర్‌పీసీని సవరించి మరీ యంత్ర విధ్వంసాన్ని కూడా ఉరిశిక్ష కేటగిరీలో చేర్చింది. డజన్ల మంది ఆ ఉపాధి పోయిన కార్మికులను ఉరేసింది. కార్మికులు సుదీర్ఘ మిలిటెంటు పోరాటాలు జరిపి రక్తమోడ్చారు. చట్టాలు సాధించారు. ఆ పశ్చిమాదినే! ఆ తర్వాత తమ ప్రధాన శత్రువులు యంత్రాలు కాదు, యంత్ర యజమానులని కార్మిక వర్గం గుర్తించింది ఆ పశ్చిమాదినే! 8 గంటల పని దినం కావాలని పోరాడితే అనేక మంది బలైంది మనకి పశ్చిమానున్న అమెరికాలోనే! ఆస్తితో సంబంధం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు కావాలని దాదాపు 30 ఏండ్లు పోరాడి అమల్లోకి తెచ్చుకుంది ఇంగ్లండులోని 'ఛార్టిస్టు' ఉద్యమం. అందుకే లాలాలజపతి రాయైనా, బాలగంగాధర తిలక్ అయినా ఆ పోరాట స్ఫూర్తితోనే మన దేశంలో కార్మిక హక్కుల కోసం పోరాడారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశంలో పారిశ్రామికీకరణ వేగంగా విస్తరించింది. ఏ శిక్షణాలేని వారిని నేరుగా పొలాల్నుండి తెచ్చి ఫ్యాక్టరీల్లో రిక్రూట్ చేసుకున్నారు. ప్రమాదాల్లో అంగ వైకల్యామో, మరణాలో సంభవించేవి. పరిహారం కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. పర్యవసానంగా వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం (1923) వచ్చింది. దీనికి స్ఫూర్తి ఇదే పేరుతో ఇంగ్లండులో ఉన్న 1897 నాటి చట్టం, జర్మనీలోని సాంఘిక బీమా చట్టాలు. అందుకే భారత కార్మిక వర్గం పడమటికి చూసింది. చూసి నేర్చుకుంది. నేర్చుకుని పోరాడింది. బుడిబుడి నడకల భారత కార్మికోద్యమం సాధించిన మొదటి కార్మిక చట్టం అది. ఒక్క పడమటి కేంటి, కార్మికవర్గ పోరాటాలు విజయం సాధించిన దిక్కుకెల్లా భారతదేశ కార్మికవర్గం చూసింది. కార్మికవర్గమే అధికారంలోకి వచ్చిన సోవియట్ వైపు రవీంద్రనాథ్ టాగూర్ నుండి నెహ్రూ వరకూ ఆ కార్మికవర్గ రాజ్యం వైపే ఆశతో చూశారు. 1920 ఏఐటియుసి ఆవిర్భావ సభలో లాలాలజపతిరాయి ప్రారంభోపన్యాస పాఠం చదివిన వారికి ఆయన మీదా అప్పుడే పుట్టిన సోవియట్ కార్మికవర్గ రాజ్య ప్రభావముందని తెలుసుకోగలరు. ఆయన నిర్దిష్టంగా సోవియట్ పేరు ఎత్తకపోయినా, 'ప్రాచీన భారత వర్ష' లాంటి మాటలు వాడినా మనుధర్మం గురించో, శుక్రనీతి గురించో మాట్లాడలేదు. స్పష్టమైన వర్గభాషే లాలాజీ వాడారు. భారతీయ పెట్టుబడి కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోకుండా, వారి పేదరికం పట్టించుకోకుండా, వారి పిల్లల చదువుగురించి పట్టించుకోకుండా ఉంటే ప్రజల మద్దతు దొరకదు. 'దేశభక్తి' గురించి చేసే ఉపన్యాసాలన్నీ నిరుపయోగ మవుతాయి అన్నారు లజపతిరాయి. అందుకని, మైడియర్ కార్మికశాఖాధికారీ! మీరు 'ప్రక్షాళన' చేయాలనుకుంటున్నది ఏ పాశ్చాత్య ఆలోచనలను? మీకు అర్థం కావాల్సింది మరో ముఖ్యమైన పాయింటుంది. మోడీ అండ్ కో కూడా తమ స్ఫూర్తి కోసం, పశ్చిమ దిక్కుకే చూస్తున్నారు. అయితే ఆ చూపు 'ఫ్యూరర్' జర్మనీ వద్దా, బెనిటిలో ముస్సోలినీ వద్దే ఆగిపోయాయి. మోడీకి వారిద్దరూ ఆదర్శమూర్తులు. ముస్సోలినీ ఖాకీ నిక్కర్లు, హిట్లర్ గ్యాస్ ఛాంబర్లు అనుసరణీయ నమూనాలు. అటువంటి 'పాశ్చాత్య ఆలోచనలను' భారత కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. కార్మికశాఖ అధికారులు కొందరు తమ మెదళ్లను కోల్డ్ స్టోరేజీలో పెట్టి ప్రభుత్వ 'కమాండ్లను' మాత్రం 'రిసీవ్' చేసుకునే రోబోల్లాగా ప్రవర్తిస్తున్నారు. 'ఏఐ' కాలంలో ఉన్నాం కదా! కనీస వేతనాలను నిర్ధారించారట! అవి గౌరవప్రదమైన జీవనానికి దారితీస్తాయట! సకాలంలో వేతనాలు, బోనసులు చెల్లిస్తారట. ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాళ్లే తుమ్మి, వాళ్లే శతాయిస్సు అనుకోవడం చూస్తే దేంతో నవ్వాలో తెలీడం లేదు. కేంద్రం నిర్ణయించిన జాతీయ స్థాయి కనీస వేతనం కన్నా తక్కువ ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదట! నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178. అంటే నెలకు రూ.5,340. ఒక కార్మికుడి కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రోడ్డు పక్కన బండి మీద రెండు పూటలా ఒక్క ప్లేటు ఇడ్లీ తిన్నా నెలకు రూ.8,400 అవుతుంది. ఇడ్లీలు మాత్రమే తినే కార్మికులు ఏమి చాకిరీ చేయగలరు? వారి పిల్లలు ఏమి చదువులు చదువగలరు. ఏ రాష్ట్రమూ ఆ రూ.178 కంటే తక్కువియ్యకూడదంటే రూ.180 ఇచ్చినా అంతకంటే ఎక్కువే కదా?! వాస్తవానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (1957)లో నిర్ణయించిన వేతనానికి ఒక పునాది ఉంది. ఆ తర్వాత రాప్టకాస్ బ్రెట్ కేసులో 'సుప్రీం' తీర్పునకు ఒక అర్థముంది. ఇపుడీ రూ.178కి పునాదేమిటో ఆ 'బ్రహ్మ దేవుడికే' తెలియాలి. ఇదంతా గౌరవప్రదమైన జీవితానికి ఎలా దారితీస్తుందో ఆ కార్మిక శాఖ అధికారికే తెలియాలి. ఓవర్‌టైమ్ వేతనం రెట్టింపు కట్టివ్వాలని ఇపుడేదో ఈ కోడ్‌లలో ఉన్నట్టు చెప్పడం మరీ ఆశర్యం. ఇప్పటికే ఉన్న ఈ రూల్‌ను ఎన్ని యాజమాన్యాలు అతిక్రమించడం లేదు? వారికేమి శిక్షలు విధించారో అటు కేంద్ర సర్కారు వద్దగాని, ఇటు భజన చేసే కేంద్ర, రాష్ట్ర కార్మికశాఖాధిపతుల వద్దగానీ వివరాలు ఉన్నాయా?ఈ కోడ్‌లలో కీలకమైన అంశం, ఇంతకాలం ఏ ప్రభుత్వం అమలు చేయలేకపోయిన అంశం కార్మికుల 'హైర్ అండ్ ఫైర్' అమలు చేయడం, దేశ కార్పొరేట్లు మూకుమ్మడిగా 'మోడీ నామ' సంకీర్తన చేస్తున్నదీ, కార్మిక సంఘాలు ఈ ప్రభుత్వంపై కత్తులు దూస్తున్నదీ ఇందుకే. దీనికి అవసరమైన అన్ని క్లాజులు ఈ కోడ్‌లలో ఉన్నాయి. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ, ఫిక్స్‌డ్ టర్మ్ ఉపాధి, అప్రంటీస్‌ల వంటి దినదినగండం కార్మికులు పెరిగిపోయిన తర్వాత వారి ఉపాధి చీదితే ఊడిపోయే ముక్కులే! యూనియన్లున్నా నిరుపయోగంగా మిగుల్తున్నాయి. అంటే వేతనాలపై దాడి, ఉపాధిపై దాడి, సంఘం పెట్టుకునే హక్కులపై దాడి. వెరసి కార్మికుల జీవితాన్ని అధోగతి పాలుచేయడమే ఈ కోడ్‌ల యొక్క లక్ష్యం. తెలియక భజన చేసేవారు కొందరైతే, తెలిసి మోసపూరితమాటలు చెప్పే వారి కోవలో కొందరు కార్మిక శాఖ అధికారులు చేరారు. సోషల్ మీడియాలో భజన చేసే బృందాలు సమృద్ధిగానే ఉన్నాయి. దాదాపు వీళ్లంతా మచ్చికైన పెంపుడు చిలకలే! అలాంటి ఒక గండు చిలకకి విషయం ఏమీ తెలీక పోయినా ఊకదంపుడు వాదనలు ఎన్నో చేసింది. ఆ పాచి వాదనల జోలికి పోకుండా గిగ్ వర్కర్ల గురించి కొత్తగా రాసిన అంశాన్ని పరిశీలిస్తే మొట్టమొదటిసారి గిగ్ వర్కర్లను 'చట్టపరిధి'లోకి తెచ్చారట! ఏ చట్ట పరిధిలోకి తెచ్చారో చెప్పగలిగి ఉంటే బాగుండేది.

# బాలికల,మహిళల రక్షణపై అవగాహన కల్పించిన షీటీమ్





**ధైర్యంగా ఫిర్యాదు చేయండి షీటీమ్ మీకు అండగా ఉంది షీటీమ్ ఎస్ఐ ఉషారాణి**

**మంచిర్యాల,డిసెంబర్05(సూర్యరేఖ)** ఎక్కడైనా,ఎప్పుడైనా యువతులు,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా,వేధింపులకు గురిచేసినా ధైర్యంగా ముందుకు వచ్చి షిటీమ్ కు పిర్యాదు చెయ్యాలని,మేము మీకు అండగా ఉంటామని షీటీమ్ ఎస్ఐ ఉషారాణి అన్నారు.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో శుక్రవారం మంచిర్యాల షీటీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మహిళా భద్రత, బాలికల రక్షణ,వేధింపుల నివారణ వంటి అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ... మహిళలు,బాలికలపై జరిగే వేధింపులు,ఈవ్ టిజింగ్,సోషల్ మీడియాలో వేదింపులు,అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీటీమ్ పోలీసులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100/112,181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు,వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీటీమ్ నెంబర్ 6303823700,మంచిర్యాల షీటీమ్ నెంబర్ 8712659385 సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని,అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు.సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించ కూడదని వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యమని,ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షిటీమ్ ఇంచార్జి ఎస్ఐ ఉషారాణి,షిటీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్,మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత, శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కరస్పాండెంట్ విష్ణువర్ధన్,పాఠశాల ఉపాధ్యాయులు, 300మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీపై అమితాభిమానం చేతిపై టాటూ వేసుకున్న బిజెపి నాయకురాలు నల్లుల సంగీత




**బెల్లంపల్లి,డిసెంబర్05(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన బిజెపి నాయకురాలు, న్యాయవాది నల్లుల సంగీత ఎన్నాళ్లుగానో మోడీ కాంటీన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఆదరణ పొందుతున్నారు.ప్రజలకు అండగా నిలిచి,ఆకలి బాధలను తీర్చేందుకు ముందుండే ఆమె సేవలు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయి. నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి దిశగా పథకం ప్రకారం ముందుకు సాగుతుందనే నమ్మకంతో,ఆయనపై తనకున్న అభిమానాన్ని తెలియజేసేందుకు నల్లుల సంగీత ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు.'నరేంద్రమోడీ మనిషి మాత్రమే కాదు..మానవ రూపంలో ఉన్న దేవుడు" అంటూ చెబుతూ,తన చేతిపై నరేంద్రమోడీ "పేరుతో టాటూ వేయించుకున్నారు.దేశ సేవలో ఆయన చూపుతున్న కృషి,ప్రజల కోసం చేస్తున్న పణి తనను ఎంతో ప్రేరేపించిందని,తన సేవలు కూడా ప్రజలకే అంకితం అని సంగీత పేర్కొన్నారు.మోడీ ఆశయాలను గ్రామాల వరకు తీసుకెళ్లేందుకు,సేవా కార్యక్రమాల ద్వారా మరింతగా పనిచేస్తానని తెలిపారు.మోడీ అభిమాని మాత్రమే కాకుండా, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చడంలో ముందుండే నల్లుల సంగీత ప్రస్తుతం బెల్లంపల్లి ప్రాంతంలో బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# హబ్సిగూడ డివిజన్ వాసుల పదేళ్ల కల ఫలించింది:కాలనీలకు ఆర్టీసీ బస్సులు ప్రారంభం







**ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కృషి..**

**ఉప్పల్,డిసెంబర్05(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ కృషితో హబ్సిగూడ డివిజన్ కాలనీల ప్రజల పదేళ్ల కళ నెరవేరింది.మూడు రోజుల క్రితం ఉప్పల్ డిపో ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఉదయం ఆర్టీసీ అధికారులు రామ్ రెడ్డినగర్సికింద్రాబాద్ 115 ఆర్ఆర్,రామ్ రెడ్డినగర్– కోటి 18 ఆర్ఆర్,బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ కాలనీ అధ్యక్షులతో కలిసి రామ్ రెడ్డినగర్, వాసవినగర్, కామాక్షిపురం,వివేక్ నగర్,శ్రీనగర్ బాలకృష్ణకాలనీ దేవేంద్రనగర్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పూజలు నిర్వహించి బస్సులను ప్రారంభించారు. ఆయా కాలనీల వాసులు బస్సు రవాణా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అరుణ్ పటేల్ దృష్టి తీసుకురావడంతో బస్తీ ప్రజలు ఇబ్బంది పడొద్దని వెంటనే స్పందించి ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పరమేశ్వర్ రెడ్డి మాట్లాడి ఎట్టకేలకు బస్సులను ప్రారంభమయ్యేలా చేశారు.తమ కాలనీలకు ఆర్టీసీ



బస్సులు రావడానికి కృషిచేసిన పరమేశ్వర్ రెడ్డి ఆకారపు అరుణ్ పటేల్,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.10 సంవత్సరాల తరువాత హబ్సిగూడ డివిజన్లోని లోపల కాలనీలకు ఆర్టీసీ బస్సులు రావడం పట్ల కాలనీ ప్రజల్లో చెప్పలేనంత ఆనంద ఉత్సవాన్ని వ్యక్తం చేస్తున్నారు.


## 36వ అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,డిసెంబర్05(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.మహాపడిపూజలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండలరెడ్డి, కోకొండ జగన్,రామాంజనేయులు ఫోటో బాలు ముధం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పోరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల నియమాచరణ సేవా భావాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారని పేర్కొన్నారు.

## మొన్న శ్రీకాంతాచారి,నేడు సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదానాలు బాధాకరం..

**బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్**



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్ 05(సూర్యరేఖ)** మొన్న శ్రీకాంతాచారి నేడు సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదానాలు బాధాకరం ఇటువంటివి పునరావృతం కాకూడదని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయనే బాధతో గురువారం పీర్జాదిగూడలో ఆత్మహత్యాయత్నం చేసిన సాయి ఈశ్వరచారి ఘటన నన్ను తీవ్రంగా కలచి వేసిందని,ఈ ఘటనపై నా ప్రగాఢ విచారాన్ని వ్యక్తం చేసారు.హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీసీ,బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి బాధాకరం అన్నారు. తెలంగాణ సాధనలో 12వందల మందికి పైగా బీసీ,బహుజన,వంచిత వర్గాల బిడ్డలు తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేసారు.ఇక చాలు,ఇక నుంచి బలిదానాలు కాదు,పోరాటమే మార్గం అని,మన లక్ష్యం సాధించాలంటే మనం బలంగా,చైతన్యంగా,ఒకటిగా నిలబడాలని పిలుపునిచ్చారు.మన హక్కులు,మన రిజర్వేషన్లు,మన అత్మగౌరవం ఆత్మహత్యలతో రాదని ఐక్యత,స్ఫూర్తి,రాజకీయ చైతన్యంతో మాత్రమే సాధ్యమవుతుందని ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు.

## ప్రీ క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**



**ఉప్పల్,డిసెంబర్05(సూర్య రేఖ) :** ఉప్పల్ డివిజన్ లోని కేకేఆర్ గార్డెన్ భరత్ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధన,14 వ సముద్ర జల ప్రవాహాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమంలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ..హెూలీ టెంపుల్ బ్రదర్ జె తేజు మై ముఖ్య వాక్యోపదేశకులు వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రీ క్రిస్మస్ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం,దానికి ప్రభువు సేవకులు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆ ప్రభు ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతున్నారని అన్నారు.తనను కార్పొరేటర్ కావడానికి సహకరించిన ప్రతి ఒక్క సోదరి సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ డివిజన్ పరిధిలోని ఎక్కడ ప్రార్థన మందిరాలు కట్టుకున్న తాను పూర్తి సహకారాన్ని అందించాలని,మునుముందు కూడా వారి సహకారం ఉంటుందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క క్రిస్టియన్ కు క్రిస్మస్ గిఫ్ట్ లు అందాయని,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,ఇప్పటికైనా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ గిఫ్టులు అందే విధంగా ప్రభుత్వం చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ గోనె ఫిలిప్స్,వివిధ ప్రార్ధన మందిరాల పాస్టర్లు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదిగ ఉన్నతాధికారులు,టాసా ఉపాధ్యక్షులను సన్మానించిన మాదిగ సంఘాల నాయకులు





**రాజేంద్రనగర్,డిసెంబర్05(సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ పీజీ స్టడీస్ గా నియమితులైన డాక్టర్ కేబీ ఈశ్వరి,తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ జె.కమలాకర్,లను శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, వివిధ పార్టీలలో ఉన్న మాదిగలు కలసి సన్మానించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాదిగ విద్యార్థులకు ఉద్యోగులకు అధ్యాపకులకు, కార్మికులకు ఉన్నతాధికారులు అండగానిలవాలని కోరారు.అదే సమయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,వివిధ పార్టీలలో ఉన్న మాదిగ నాయకులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న మాదిగ సామాజిక వర్గాల వారికి అండగా ఉంటారన్నారు. కేబీ ఈశ్వరి,డాక్టర్ జే.కమలాకర్ ను సన్మానించిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ,ననాగారి రామచందర్ మాదిగ,బీసీ,ఎస్సీ,ఎస్టీ ఐక్య వేదిక చైర్మన్ కె.హరినాథ్,కాంగ్రెస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ,సీనియర్ నాయకులు పలుగు చెరువు మహేష్,పి.జీవన్ దాస్,అనుముల జాన్ పాల్,గోల్కొండ యాదయ్య నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు ఎడ్లకాడి సూర్యం,వీర్లపల్లి నవీన్ కుమార్,జర్నలిస్టు సంఘాల నాయకులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, పి.వెంకటేష్,ఎం. బాలసుబ్రమణ్యం ఆరింట్ల విశాల్ సురేష్, రాధాకృష్ణ, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.రాజు,లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన న్యూజెన్ డిలైట్ పాఠశాల విద్యార్థి అఫ్ఫాన్

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్05(సూర్యరేఖ)**ఇనోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్డ్ రీసెర్చ్ అవార్డు మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్ వారు ఇటీవల నిర్వహించిన పోటీలలో న్యూజెన్ డిలైట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారని,జిల్లా స్థాయిలో 179ప్రాజెక్టులను ప్రదర్శించగా అందులో 17 ప్రాజెక్టులు ఎంపిక కాబడ్డాయని అందు న్యూజెన్ డిలైట్ పాఠశాల రాష్ట్ర స్థాయికి విద్యార్థి అఫ్ఫాన్ ఎంపిక కావడం జరిగిందని,ఈ విషయం పాఠశాలకు ఎంతో గర్వకారణమని న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు రవి కుమార్ కాపూరి తెలిపారు.ఈ సందర్భంగా న్యూజెన్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న డిఈఓ రోహిణి చేతులా మీదుగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి అఫ్ఫాన్ మమెంటో మరియు సర్టిఫికేట్ అందుకున్నారు.ఈ సందర్భంగా న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి మాట్లాడుతూ...విద్యార్థులలో చిన్ననాటి నుండి చదువుతో పాటు పోటీ తత్వం నేర్పడం వల్ల జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాలకు,తల్లి దండ్రులకు మంచే పేరు తీసుకు వచ్చి సమాజాన్ని వన్నె తీసుకు వస్తాడని ఆశాభావం వ్యక్తం చేసారు.




# బీఆర్ఎస్ పార్టీకిస్థానిక ఎన్నికలవేళ షాక్.. భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక..



**కామారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు,కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తిప్పాపూర్ బిక్నూర్, గ్రామాల నుండి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగాయి.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం మరియు స్థానిక అభివృద్ధి పనులకు ఆకర్షితులై తమ పార్టీలను వదిలేసి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 'అభయహస్తం' (ఆరు గ్యారెంటీలు)వంటి సంక్షేమ పథకాలు ప్రజల మద్దతును కూడగట్టడంతో పాటు,ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆకర్షిస్తున్నాయని తెలిపారుజరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిక్కనూరుకు చెందిన రాజబాబు గౌడ్,బిజెపి నాయకులు కార్యకర్తలు150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# శ్రీ సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు**



**మంచిర్యాల,డిసెంబర్05(సూర్యరేఖ)** శ్రీ సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు.మేడ్చల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని విస్మరించిన నేపథ్యంలో ఈశ్వర్ చారి కలుపు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో శుక్రవారం జిల్లా కేంద్రంలో గల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ సభ పేరుతో అనేక హామీలు ఇచ్చారు.అందులో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,అలాగే విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో బీసీ ఉద్యమకారుడు ఈశ్వర్ చారి భావోద్వేగానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందని,ఆయన ప్రస్తుతం సికింద్రాబాద్ యశోదా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని,ఈ సంఘటనకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.అలాగే ఎంతమంది బలైతే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందో బీసీ సమాజానికి ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రాణహాని జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్,బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య,శాఖపూరి భీమ్ సేన్,చంద్రగిరి చంద్రమౌళి,మంచర్ల సదానందం వేముల అశోక్,చలిమల అంజయ్య,రామగిరి రాజన్నచారి,కొండా శ్రీనివాస్ పెద్దపల్లి సూరన్న,ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యమే మహాబలంగా మరో సర్పంచ్ అభ్యర్థి విత్ డ్రా..





**నిజాంపేట,డిసెంబర్05(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఐకమత్యమే మహాబలం నిరూపితమైంది.గ్రామంలోని తొమ్మిది కులాల ప్రజలు ఏకమై బహుజన కమిటీగా ఏర్పడి, సర్పంచ్ అభ్యర్థిగా బాగోల్ల తిరుమలేష్‌ను ఎంచుకున్నారు.దీంతో నామినేషన్ వేసిన మరో అభ్యర్థి మంగలి పల్లి శ్రీనివాస్ ఉపసంహరించుకున్నారు.ఇదే స్ఫూర్తితో తిరుమలేష్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని కమిటీ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు.అలాగే మండలంలో ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ బహుజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం వితరణ..




**నిజాంపేట,డిసెంబర్05(సూర్యరేఖ)** రామయంపేటలోని గోశాలలోని ఆవులకు కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,లు వారి ట్రాక్టర్ లో శుక్రవారం గోశాలకు ఎండు గడ్డిని వితరణగా పంపుతున్నారు.గ్రామంలో ఆర్గానిక్ పంటలతో రైతులకు ఆదర్శంగా నిలుస్తూ గోమాతలకు మేతగా గడ్డిని అందిస్తున్న వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, అంజయ్యలు ఉన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ,లా అండ్ ఆర్డర్




**ఖమ్మం,డిసెంబర్05(సూర్య రేఖ):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు.కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల,చెన్నూరు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి,ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని ఎస్సై డి హరిత,సిబ్బందికి అధికారులకు సూచించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నేన్నెల్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

**ప్రజల్లో నమ్మకం ఎన్నికల్లో శాంతిభద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్..**

**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్.**



**బెల్లంపల్లి,డిసెంబర్05(సూర్యరేఖ)** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు నేన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేన్నెల్,మైలారం గ్రామాల్లో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పాల్గొన్నారు.ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ముఖ్యమైన రహదారులు,గ్రామాల వాడల్లో పోలీసులు నడుచుకుంటూ ప్రజలకు చట్టం,శాంతి భద్రతపై భరోసా కల్పించారు.ఎన్నికల సమయంలో అక్రమాలు,డబ్బు పంపిణీలు బెదిరింపులు,ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్,పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు.ప్రతి ఓటు విలువైనదని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి పటిష్ఠమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు ఏసీపీ పేర్కొన్నారు.శాంతియుత ఎన్నికలే పోలీసుల లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,సీఐ హనుక్, తాళ్లగురిజాల ఎస్ఐ, నేన్నెల్ ఎస్ఐతో పాటు 35మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్ కోసం సాయి ఈశ్వరచారి ఆత్మబలిదాన ఘటన బాధాకరం

**ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నేత నేర్ధం భాస్కర్ గౌడ్**





**ఉప్పల్,డిసెంబర్ 05(సూర్యరేఖ)** 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయనే బాధతో పీర్జాదిగూడలో ఆత్మహత్యాయత్నం చేసిన సాయి ఈశ్వరచారి మృతి చెందిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని ఉప్పల్ నియోజకవర్గం బిసి జేఏసీ నాయకులు, మలిదశ ఉద్యమకారులు నేర్ధం భాస్కర్ గౌడ్ అన్నారు.సాయి ఈశ్వరచారి ఆత్మహత్య పాల్పడి మృతి చెందిన సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘాలు, బీసీ జేఏసీ నాయకులతో కలిసి నేర్ధం భాస్కర్ గౌడ్ గాంధీ ఆసుపత్రి ముందు నిరసన ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ ప్రకటించారని దానిని అమలు చేయాలని కోరుతున్నామే తప్ప హక్కుల కోసం పోరాటమే, అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీసీ బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణ సాధనలో 12వందల మందికి పైగా బీసీ, బహుజన,వంచిత వర్గాల బిడ్డలు తమ ప్రాణాలు అర్పించారు.ఇక చాలు,ఇక నుంచి బలిదానాలు కాదు,పోరాటమే మార్గంమని వెల్లడించారు.మన హక్కులు,మన రిజర్వేషన్లు,మన గౌరవం ఆత్మహత్యలతో రాదని స్పష్టం చేశారు. ఐక్యత,స్ఫూర్తి,రాజకీయ చైతన్యంతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు.మన లక్ష్యం సాధించాలంటే మనం బలంగా,చైతన్యంగా ఒకటిగా నిలబడాలి.ఇకపై ఎవరూ ఇలాంటి చర్యలు చేయకండి. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.అది మన ఓటు ద్వారా,మన ఆత్మగౌరవం ద్వారా,మన పోరాటం ద్వారా నిర్మించబడుతుంది. మన హక్కులను పోరాటం ద్వారా సాధించుకుందామని,మన ప్రాణ త్యాగాల ద్వారా కాదు,మన రాజకీయ సంకల్పం, నిస్వార్థ పోరాటం ద్వారానే అవుతుందన్నారు.తెలంగాణ మళ్లీ బలిదానాల గడ్డ కాకూడదు,పాలన, గౌరవం న్యాయం,హక్కులకు అడ్డాకావాలని వెల్లడించారు. మనకు మోసం చేసినవారికి ఓటు ద్వారానే సమాధానం చెప్పాలి,మహనీయులు పూలే, అంబేద్కర్,కాన్షీరాం చూపిన మార్గంలో నడుద్దాం, మన ఆశయాన్ని సాధిద్దాం అని నేర్ధం భాస్కర్ వెల్లడించారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి..

**కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న భీమారం సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి**



**చెన్నూర్,డిసెంబర్05(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి శుక్రవారం భారీ ర్యాలీగా తరలివెల్లి, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి భాగ్యలక్ష్మి-తిరుపతి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో పోటీ చేస్తున్నట్టు,భీమారం గ్రామ ప్రజలందరూ ఓటు వేసి గెలిపించగలరని,రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భీమారం గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురై వ్యక్తి మృతి..



**మందమర్రి,డిసెంబర్05 (సూర్యరేఖ)**మండలంలోని చిర్రకుంట గ్రామంలో పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిర్రకుంట గ్రామానికి చెందిన కంది ముకుంద రెడ్డి (60)ఎప్పటిలాగే చిర్రకుంట శివారులోని తన పొలానికి వెళ్ళి వ్యవసాయం పనులు చేస్తుండగా ఈ నెల 3వ తారీఖు సాయంత్రం నాలుగు గంటల సమయంలో విషపూరిత పాము అతడి ఎడమ కాలి పాదం పైభాగంలో కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన తోటి రైతులు అతడిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ రెండు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య,కూతురు,కొడుకు సంతానం ఉన్నారు.ఈ సంఘటనపై మృతుడి అన్న కొడుకు కంది నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి ఏఎస్ఐ మాజీద్ ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అయ్యప్పస్వామి ఆలయానికి ఐదు లక్షల విరాళం







**ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి..**
**గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్..**

**నిజాంపేట,డిసెంబర్5(సూర్యరేఖ)** మండల కేంద్రంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం మేడ్చల్ పట్టణానికి చెందిన గడ్డం లక్ష్మీశ్రీరామ్ గౌడ్ దంపతులు ఆలయ నిర్మాణం కోసం రూ.5 లక్షల విరాళాలని ప్రకటించారు.ఈ సందర్భంగా గురుస్వామి రంజిత్ గౌడ్ మాట్లాడుతూ...నిజాంపేటలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించామని ఆ హరిహర పుత్రుని ఆలయం నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చినట్లయితే ఆలయ నిర్మాణంలో తమ వంతు కృషి చేసిన వారు అవుతారని అలాగే ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించడం అయ్యప్ప స్వాములకు అన్నదాన భిక్ష ఏర్పాటు చేసిన గడ్డం లక్ష్మీశ్రీరామ్ గౌడ్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు అనుగ్రహం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాదగౌడ్, బాలకృష్ణ,నవీన్ రెడ్డి,నాయిని వెంకటేశం, రామచంద్రం బాల్రెడ్డి,నవీన్ గౌడ్ ప్రణయ్ గౌడ్,శ్రీకాంత్ ధనంజయ శ్రీకర్,గేమ్ సింగ్, కృష్ణ ,సతీష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,డిసెంబర్05(సూర్యరేఖ)** అయ్యప్పస్వామి కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ డివిజన్ మైలార్ దేవ్ పల్లి ఓల్డ్ విలేజ్ లో యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ గురుస్వామి అయ్యప్ప మహాపడిపూజ,అన్న ప్రసాదం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి వేద మంత్రోచరణలతో స్వామివారి నామ సమరణతో అంగరంగ వైభవంగా మహాపడి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అయ్యప్పస్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,గురుస్వాములు యాదగిరి గురుస్వామి,రాజు గురుస్వామి,గురు స్వామి గణేశ్ ముదిరాజ్ శ్రవణ్ స్వామి,లాలూ స్వామి,వెంకట్ స్వామి,రావుల భాస్కర్, బబ్లూ, మణికంఠ స్వామి,వెంకట్,ఎన్ను శంకర్ రెడ్డి,అభిలాష్, ప్రణయ్ లడ్డు, రాకేష్,విశాల్,డివిజన్ పరిధిలో సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్..**
**సిఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి రౌడీ షీటర్లను హెచ్చరించారు.రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయ హింసలు నివారించడానికి,ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు మందమర్రి సర్కిల్ పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి,ఎన్నికల సమయంలో వారు అనుసరించాల్సిన విధివిధానాలను సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా,ప్రజలను బెదిరించినా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు ముగిసే వరకు ప్రతి రౌడీషీటర్ పోలీస్ నిఘాలో ఉంటారని, ఎన్నికల ప్రక్రియ సజావుగా,ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని అన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన వారందరూ సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**కొల్చారం,డిసెంబర్05(సూర్యరేఖ)**అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి.మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు.మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు,వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కొల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్,సిబ్బంది ఉన్నారు.

# అక్కన్నపేట అభివృద్ధి కోసం బరిలోకి చిట్టిమల్లి కాశిరెడ్డి

13 ఏళ్ల సేవ పునాది..మరోసారి ప్రజల ముందుకు కాశిరెడ్డి..

అభివృద్ధి నా ఆయుధం..ప్రజల ఆశీర్వాదమే నా బలం కాశిరెడ్డి..

అక్కన్నపేటకు సేవే ధ్యేయం..బిఆర్ఎస్ అభ్యర్థి కాశిరెడ్డి..



**రామాయంపేట,డిసెంబర్05(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున చిట్టిమల్లి కాశిరెడ్డి మరోసారి బరిలో దిగుతున్నారు.రెండు పర్యాయాలు-మొత్తం 13 సంవత్సరాల ప్రయాణం లో ప్రజలకు సమర్పితుడిగా సేవలు అందించిన అనుభవం ఆయన్నిఆత్మ విశ్వాసంతో ముందుకు నడిపిస్తోంది. నామినేషన్ వేయించిన అనంతరం కాశిరెడ్డి మాట్లాడుతూ. అక్కన్నపేట ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు తనపై ఉంచిన విశ్వాసం జీవితంలో పెద్ద వరమని పేర్కొన్నారు. గతంలో మాజీ మంత్రి కరణం రామచంద్రరావు ఆశీస్సులతో గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.13 ఏళ్ల సేవా ప్రయాణంలో సర్పంచ్‌గా రెండు టర్మ్‌లు నిర్వహించిన కాలంలో గ్రామ అభివృద్ధి పట్ల పట్టుదలతో పనిచేసినట్లు తెలిపారు.గ్రామంలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు నీటి ట్యాంకుల నిర్మాణం విద్యార్థుల కోసం స్కూల్ భవనాల నిర్మాణం కమ్యూనిటీ హాలు,హెల్త్ సబ్ సెంటర్‌లు,పేదల కోసం సామూహిక భవనాలు నిర్మించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి పునాది పట్ల ప్రజలలో విశ్వాసం పెరిగిందని,అదే తనకు మరొకసారి విజయాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దేవుని సాక్షిగా చెబుతున్నాను..ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేయకుండా నిస్వార్ధంగా సేవ చేస్తానని కాశిరెడ్డి హామీ ఇచ్చారు. అక్కన్నపేటను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మీ ఒక్క ఓటు నాకు బలం. అభివృద్ధిని గుర్తించి భారీ మెజారిటీతో గెలిపిస్తారని నమ్ముతున్నానని గ్రామ ప్రజలను కోరారు. అభివృద్ధి అనుభవం ప్రజాసేవా దృక్పథం. చిట్టిమల్లి కాశిరెడ్డి మళ్లీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న నేపథ్యంలో అక్కన్నపేటలో రాజకీయ వాతావరణానికి కొత్త ఊపును తీసుకొచ్చాయి.

## ఆదిల్ పేట గ్రామంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం..



**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)** ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిల్ పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి నేల ఆరోగ్య సంరక్షణ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమస్త జీవకోటికి ఆధారమైన నేలను భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్యకరంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం సహజ సిద్ధ వ్యవసాయ విధానాలు పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.సేంద్రియ వ్యవసాయ విధానాలు భాగంగా పశువుల పేడ,పచ్చిరొట్ట,వర్మీ కంపోస్ట్ వంటి వాటిని నేలకు అందించడం,భౌతిక మరియు జీవ కీటక నియంత్రణ విధానాలు అవలంబించి అధిక రసాయనాలను నేలకు కలపకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అవసరమున్న మేరకు మాత్రమే దుక్కి చేయాలని ఎక్కువ లోతుగా దుక్కి చేయరాదని తద్వారా భూమికి అందించిన రసాయన ఎరువుల అవశేషాలు భూమి పొరల్లో నిలువ ఉండి చౌడు భూములుగా తయారవుతాయని కావున ప్రతి రైతు సరైన సేద్యపు విధానాలను పాటించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ఖాయం..



పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగాపుత్ర

**కామారెడ్డి,డిసెంబర్05 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలవబోతున్నామని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయని ఆమె అన్నారు ప్రజా పాలనలో ప్రజలందరికీ సమాన న్యాయం జరుగుతుందని అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై..నిబంధనలకు నిప్పు..?

విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు..స్థానిక ప్రజలు ఆగ్రహం...ఎన్నో ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన..

పర్యవేక్షణ లోపం వల్ల అక్రమ నిర్మాణాలు అడ్డుకోలేని స్థితి..టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రజల ప్రశ్నలు

అనుమతిలేని కట్టడాల వద్ద అధికారులు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశం..పర్యవేక్షణ సిబ్బంది,నైక్ ఇంజనీర్లపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు..

కూకట్‌పల్లి జోన్-24లో విఫలమైన పర్యవేక్షణ.?అక్రమ నిర్మాణ నియంత్రణలో అధికారుల పూర్తిస్థాయి వైఫల్యం అన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది..

ఉన్నతాధికారుల జోక్యం తప్ప సమస్య పరిష్కారం కాదన్న భావన..

అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు,..తీసుకోవాలని ప్రజల స్పష్టమైన డిమాండ్..ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలో అక్రమ నిర్మాణాలపై పెద్ద వివాదంగా మారింది..







**బోయిన్‌పల్లి,డిసెంబర్05(సూర్యరేఖ)** ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.అనుమతుల్లేకుండా నిర్మాణాలు దూసుకెళ్తున్నాయని పలువురు స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం ప్రజా వర్గాల్లో అసహనానికి దారితీస్తోంది.అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఎన్ని ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేరు.? అధికారులే చూడకపోతే సమస్య ఎవరికి చెప్పాలి.? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రశ్నలు..**

పట్టణ ప్రణాళికశాఖ పర్యవేక్షణ సిబ్బంది ప్రాంతాన్ని సమర్ధంగా పరిశీలించకపోవడం వల్లే ఈపరిస్థితి ఏర్పడిందని ప్రజల ఆగ్రహంతో ఆరోపణలు చేస్తున్నారు.అనుమతులు లేని నిర్మాణాల వద్ద నోటీసులు ఇవ్వడం,పనులను ఆపేయడం వంటి చర్యలు కనిపించకపోవడం పర్యవేక్షణ సిబ్బంది,నైక్ ఇంజనీర్లపై ప్రజల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది..టౌన్ ప్లానింగ్ విభాగంలో నైక్ ఇంజనీర్లపై అవినీతి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో,ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి,చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు..


**-కూకట్‌పల్లి జోన్-24లో పర్యవేక్షణ లోపమా.?**

కూకట్‌పల్లి జోన్-24కి చెందిన ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు అదుపు తప్పినట్లు ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా పెరుగుతున్నా, నియంత్రణ చర్యలు లేకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నార్ధక చిహ్నం వేస్తోంది.మా ఫిర్యాదులు ఫైళ్లల్లోనే నలుగుతున్నాయి.అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని ఫిర్యాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**-ప్రజల డిమాండ్ స్పష్టంగా ఒకటే..**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో అక్రమ నిర్మాణాలను వెంటనే అరికట్టాలి..పారదర్శక పాలన తీసుకువస్తూ,బాధ్యతారాహిత్యానికి చెక్ పెట్టాలి.అధికారులపై పర్యవేక్షణను పెంచి బలమైన చర్యలు తీసుకోవాలి ఇస్థానికులు ఆగ్రహంతో డిమాండ్ చేసుకున్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి అక్రమ నిర్మాణాల సమస్య ఇప్పుడు మొత్తం కూకట్‌పల్లి జోన్ 24లో చర్చనీయాంశమైంది. ప్రభుత్వం,స్థానిక సంస్థలు తక్షణమే జోక్యం చేసుకుని ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

## ఎన్నికల నిర్వాహణకు అన్ని రకాల చర్యలు..



ఎన్నికల అధికారులకు శిక్షణలో జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా,డిసెంబర్05(సూర్యరేఖ)** ఎన్నికల నిర్వాహణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి,లు అన్నారు. ఎన్నికల నిర్వాహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి సమక్షంలో పూర్తి చేశారు.శుక్రవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్,జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4458 ప్రిసైడింగ్, అధికారులను,ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు.వీరికి ఇప్పటికే మొదటి విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వాహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.రెండవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి ఈనెల తొమ్మిదో తేదీ వారికి కేటాయించిన మండల కేంద్రాలలో రెండవ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు.ఈ ర్యాండమైజెషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ డీపీఓ సురేష్ మోహన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్వగ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం..

**ఖమ్మం/కల్లూరు,డిసెంబర్05(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయింది.స్వతంత్ర అభ్యర్థి గొల్లమందల వెంకటేశ్వర్లును గ్రామ ప్రముఖులు గ్రామస్తులు అందరి సమక్షంలో శుక్రవారం సాయంత్రం సర్పంచి ఏకగ్రీవం చేస్తూ తీర్మానం చేశారు.ఈ విషయమై ఎన్నికల అధికారికి ఒకే నామినేషన్ పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి,మహేందర్ రెడ్డిలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఒక్కసారి సర్పంచ్ గా ఆశీర్వదించండి




గ్రామాన్ని అభివృద్ధిలో నడుపుతా
పేరువంచ గ్రామానికి వరాల జల్లు హామీ పత్రం

**ఖమ్మం,డిసెంబర్05(సూర్య రేఖ)** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామ పంచాయతీలో కొండపల్లి శ్రీనివాస రావును సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పేరువంచ గ్రామ పంచాయితీ ప్రజలకు వారు చేసే అభివృద్ధి వరాల జల్లుల హామీపత్రంను శుక్రవారం విడుదల చేశారు. పేరువంచ గ్రామంలో పంటలను,గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యను ఎన్ని లక్షలు ఖర్చు అయిన వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెండ్లికి నా వంతు రూ.25,116 ల ఆర్థిక సహాయం అందిస్తానని,గ్రాములో ప్రతి పేదింటి నూతన గృహప్రవేశానికి తన వంతు రూ.10,116 ల ఆర్థిక సహాయం అందిస్తానని, గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ ప్రసవానికి (కాన్పుకు) తన వంతు రూ.10,116 లు ఆర్థిక సహాయం అందిస్తానని వరి, ప్రత్తి, మిర్చి



వ్యవసాయ రోజు వారి పనులకు వెళ్ళే ప్రతి మహిళా కూలీలకు నా సొంత ఖర్చులతో ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని,గ్రామంలో కాటా పనులకు వెళ్ళే ముఠా సభ్యులకు (పురుషులు)నా స్వంత ఖర్చులతో ప్రమాద భీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని,గ్రామంలో అత్యవసర వైద్య చికిత్స కొరకు అవసరమైన వారికి నా వంతు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తానని,గ్రామంలో గల చెరువు ఆయకట్టు రైతులకు అవసరమైన కాలువల పూడికతీత,మరమ్మత్తులు చేయిస్తానని నాగార్జున సాగర్ జలాలను గ్రామ చెరువులకు మళ్లించేందుకు కాలువల మరమ్మత్తుల నిమిత్తం ప్రతి సంవత్సరం నా వంతు ఆర్థిక సహాయం అందిస్తానని,గ్రామంలో వినాయక చవితి,దసర



भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
रु. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA BS 639130

Tran Id: 251203161958515702
Date: 03 DEC 2025, 04:23 PM
Purchased By:
KONDAPALLI SRINIVASA RAO
S/o JOGARAO
R/o PERUVANCHA KALLURU MANDAL KHAMMAM DIST
For Whom
** SELF **

VENNAM BALA NAGI REDDY
LICENSED STAMP VENDOR
Lic. No. 22-10-004/2013
Ren.No. 22-10-031/2025
D.NO.18-51,CHANDRUPATLA ROAD,KALLURU,KHAMMAM DIST
Ph 9848956549

**పేరువంచ గ్రామ పంచాయితీ ప్రజలకు హామీపత్రం**

1. పేరువంచ గ్రామంలో పంటలను, గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యను ఎన్ని లక్షలు ఖర్చు అయిన వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాము.
2. మన గ్రామములో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెండ్లికి నా వంతు రూ.25,116/- లు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
3. మన గ్రామములో ప్రతి పేదింటి నూతన గృహప్రవేశానికి నా వంతు రూ.10,116/- లు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
4. మన గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ ప్రసవానికి(కాన్పుకు) నా వంతు రూ.10,116/- లు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
5. వరి, ప్రత్తి, మిర్చి, వ్యవసాయ రోజు వారీ పనులకు వెళ్ళే ప్రతి మహిళా కూలీలకు నా స్వంత ఖర్చులతో ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇస్తున్నాము.
6. మన గ్రామంలో కాటా పనులకు వెళ్ళే ముఠా సభ్యులకు (పురుషులు)నా స్వంత ఖర్చులతో ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇస్తున్నాము.
7. మన గ్రామంలో అత్యవసర వైద్య చికిత్స కొరకు అవసరమైన వారికి నా వంతు రూ.5 వేల నుండి 10 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
8. మన గ్రామంలో గల చెరువు ఆయకట్టు రైతులకు అవసరమైన కాలువల పూడికతీత, మరమ్మత్తులు చేపిస్తానని, నాగార్జున సాగర్ జలాలను మన గ్రామ చెరువులకు మళ్లించేందుకు కాలువల మరమ్మత్తుల నిమిత్తం ప్రతి సంవత్సరం నా వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
9. మన గ్రామములో వినాయక చవితి, దసర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మరియు అమ్మవారి విగ్రహాలను ఉచితంగా కమిటీ సభ్యులకు అందిస్తానని హామీ ఇస్తున్నాము.
10. మన గ్రామములో గల క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి చర్చికి నా వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇస్తున్నాము.
11. మన గ్రామములో గల ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి రంజాన్ తోఫా అందిస్తానని హామీ ఇస్తున్నాము.
12. మన గ్రామంలో ప్రతి నెలా ఒక రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేస్తానని హామీ ఇస్తున్నాము.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్,అమ్మవారి విగ్రహాలను ఉచితంగా కమిటీ సభ్యులకు అందిస్తానని,గ్రామంలో గల క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి చర్చికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని,గ్రామంలో గల ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి రంజాన్ తోఫా, గ్రామంలో ప్రతి నెలా ఒక రోజు వైద్య శిభిరం ఏర్పాటు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఐ.టి.డి.ఎ.పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**మంచిర్యాల,డిసెంబర్05(సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.)పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్ మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు/సంక్షేమ వసతిగృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ.పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని,ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్,రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు యాప్



ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని,ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు.

ITDA Pulse


ప్రధానోపాధ్యాయులు /వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ."ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు,నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని,వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# కొల్చారం మండలంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసినఎన్నికల సాదారణ పరిశీలకులు భారతి లక్ష్మతి నాయక్





**కొల్చారం,డిసెంబర్05(సూర్యరేఖ)**కొల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఏన్నికల నామినేషన్ ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు.సర్పంచ్,వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు.అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.ఆమె వెంట సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు.



## సైకిల్ యాత్ర ద్వారా శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప మాలదారునికి పండ్లు అందజేత..



**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)**జిల్లాలోని తాండూరు మండలం ఐబీ నుండి సైకిల్ యాత్ర ద్వారా శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప మాల దారునికి పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు పండ్లు అందచేశారు. సైకిల్ యాత్ర ద్వారా బయలు దేరిన అయ్యప్ప మాల దారుడు బాణాల వంశీ శుక్రవారం మందమర్రి పట్టణానికి చేరుకోగా పట్టణానికి చెందిన భక్తులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించి పండ్లు అందచేసారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ...హిందూ ధర్మంలో భాగంగా కేరళలో ఉన్న అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి యువత అయ్యప్ప దీక్ష తీసుకొని సుమారు 1600 కిలోమీటర్ల దూరం సైకిల్ మీద వెళ్లడం మంచి దైవకార్యమని,స్వామి ఆశీస్సులతో యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. యువత దైవ భక్తితో సన్మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బింగి ప్రవీణ్, భూబత్తుల శ్రీనివాస్,ఆగుళ్ల తిరుమలేష్,ఈగ లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా టిఎన్జీవో సభ్యత్వ నమోదు..





**మంచిర్యాల,డిసెంబర్05(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా సర్వే ఏడి, తహశీల్దార్ కార్యాలయంలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు శుక్రవారం టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో మీయూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని డిసెంబర్ 10వ తారీఖు లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలంగాణ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటుందని తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి,సంయుక్త కార్యదర్శి సునీత,ఏడి శ్రీనివాస్,డిఐ నసీర్,ఏడి శేషురావు,సర్వేయర్స్ కుమార్ సైదులు,సర్వే, రెవెన్యూశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా.

వెన్నెల రజిని





**కామారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గ దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే జిల్లాలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి వెన్నెల రజని తెలిపారు.పార్టీలకతీతంగా తనను ఆశీర్వదించాలని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని సీతారాంపల్లి గ్రామ ప్రజలను వెన్నెల రజని కోరారు

# చివరి రోజు హోరాహోరీగా నామినేషన్లు





**ఖమ్మం,డిసెంబర్05(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో చివరి రోజున నామినేషన్ ప్రక్రియ హోరాహోరీగా జరిగింది. చివరి రోజున చెన్నూరులో ఇరువురు పార్టీలు మధ్య నామినేషన్ ప్రక్రియ హోరా హోరీగా కొనసాగింది చెన్నూరులో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలలో విద్యావంతులు నామినేషన్ వేశారు. ఎర్రబోయినపల్లిలో కాంగ్రెస్ పార్టీ తరపున బిఆర్ఎస్ పార్టీ తరపున హేమాహేమీలు నామినేషన్ వేశారు. లింగాలలో బావ బామ్మర్దులుకు పోటీ ఏర్పడింది. చంద్రుపట్ల గ్రామంలో రఘునాథ బంజర గ్రామంలో ఒకే ఇంటి పేరిట కలిగిన వారు నామినేషన్ వేశారు. రఘునాథ బంజర్ లో విచిత్ర పొత్తుతో నామినేషన్ వేశారు.వెన్నవల్లి,పాయపూర్లల,అన్నదమ్ముల మధ్య రాజకీయ పార్టీలు వారు నామినేషన్లు వేయించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ లింగాల,చెన్నూరు,చిన్న కోరుకొండి,తదితర గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో చర్చలు కొనసాగించి రెబల్స్ తో ఫోన్లో మాట్లాడారు.స్థానిక సమరంలో రసవత్తర పోటీ నెలకొంది జనరల్ స్థానాలలో హోరాహోరీ ఉండగా ఎస్సీ,ఎస్టీ, బీసి, స్థానాల్లో పోటీ కూడా అదేవిధంగా ఉంది.

# ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా ఆపరేటర్లకు అద్భుత అవకాశం





**ఈపీ ఆపరేటర్ల ఎంపికకు సర్టిఫికెట్ల ధృవీకరణ, ఇంటర్వ్యూల నిర్వహణ..**

**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)** సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా మహిళా కార్మికులకు అవకాశం కల్పించాలన్న సీఎండీఎన్ బలరామ్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా కాని బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం తొలిసారిగా ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా మొత్తం 43మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేయగా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వీరిలో 35 మంది హాజరయ్యారు. ఎంపిక కమిటీ సభ్యులుగా జీఎం (సీపీపీ) ఏ.మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు జీఎం (ఓసీపీ) పి.ఎలిషా, సీఎంఓఆర్ కిరణ్ రాజ్ కుమార్ జీఎం (హెచ్ఆర్డి) ఆర్.విజయ ప్రసాద్ జీఎం (ఎంఎస్) బొజ్జా రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా పనిచేయగలరనే ఉద్దేశంతో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని ఇది ఒక గొప్ప అవకాశం కనుక ఎంపికైన అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్/ హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో పోస్టింగ్ ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాల పై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం సంస్థ ఛైర్మన్ చొరవతో సింగరేణి చరిత్రలో తొలిసారి కల్పించబడిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధి కి కూడా పాటుపడాలని కోరారు.

## ఆదర్శ గ్రామపంచాయతీగా నారాయణపురం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి.**



**ఖమ్మం,డిసెంబర్05(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామమైన నారాయణపురంలో జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్ర వారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ... నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన గొల్ల మందల వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...నారాయణపురంలో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి విద్యుత్ సబ్స్టేషన్, తోపాటు నారాయణపురం చెరువును టూరిజంశాఖ ద్వారా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి 30కుంటల స్థలాన్ని సిద్ధం చేశామని పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నారాయణపురంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించేందుకు మొదటగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏకగ్రీవంగా జరిగిన నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచుకాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి గొల్లమందల వెంకటేశ్వర్లు కాగా,ఉపసర్పంచ్ పదవిని వేరేవర్గానికి కేటాయించినట్లు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి చెప్పారు.

## ఆదర్శ గ్రామపంచాయతీగా నారాయణపురం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి**



**ఖమ్మం,డిసెంబర్05(సూర్య రేఖ)** కల్లూరు మండల పరిధిలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామమైన నారాయణపురం జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ..నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన గొల్ల మందల వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణపురంలో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి విద్యుత్ సబ్ స్టేషన్ తోపాటు నారాయణపురం చెరువును టూరిజం శాఖ ద్వారా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30 కుంటల స్థలాన్ని సిద్ధం చేశామని పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.నారాయణపురంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించేందుకు మొదటగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏకగ్రీవంగా జరిగిన నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి గొల్లమందల వెంకటేశ్వర్లు కాగా,ఉప సర్పంచ్ పదవిని వేరే వర్గానికి కేటాయించినట్లు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి చెప్పారు.

## చెరువులను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదు

**చెరువుల పరిశీలనలో హైడ్రా అధికారులు**
**ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు తొలగిస్తాం**
**హైడ్రా అధికారుల హెచ్చరిక**



**రాజేంద్రనగర్,డిసెంబర్05(సూర్యరేఖ)** చెరువులను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదని హైడ్రా అధికారులు హెచ్చరించారు.ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ఊర చెరువు, నర్సాబాయికుంట చెరువులను హైడ్రా అధికారులు పరిశీలించారు.శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత శివరాంపల్లి చెరువు,నూర్ మొహమ్మద్ కుంట,నర్సాబాయికుంట చెరువులు ఆక్రమణకు గురయ్యాయని ఫిర్యాదు చేయటంతో హైడ్రా అధికారులు చెరువులను సందర్శించి పరిశీలించారు.హైడ్రా అధికారులు శివరాంపల్లిలోని చెరువులను పరిశీలించడానికి ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులతో తనిఖీ చేసి ఏ మేరకు చెరువులు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణకు గురయ్యాయో నివేదిక తయారు చేస్తామని అధికారులు వివరించారు.హైడ్రా అధికారులతో పాటు, రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి చలసాని విష్ణుమూర్తి,నాగని ప్రకాష్,ఎర్ర శ్రీశైలం గౌడ్,షేక్ సలావుద్దీన్ నాయకులు వారి వెంట పాల్గొన్నారు.ఊర చెరువు,నూరు మొహమ్మద్ కుంట,నర్సాబాయి శిలాంచెరువులపై 26 వ తేదీ నవంబర్ లో జాగృతి అధ్యక్షురాలు కవిత ఇచ్చిన ఫిర్యాదుపై హైడ్రాధికారులు స్పందించారని స్థానిక నాయకులు వివరించారు.ఈ చెరువులను రెవెన్యూ అధికారులతో కలిసి రికార్డులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలుస్తాం

**బిజెపి జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి**



**కామారెడ్డి,డిసెంబర్05(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలుస్తామని బీజేపీ జిల్లా ఇంచార్జ్ విక్రం రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.శుక్రవారం కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా ఇన్చార్జి విక్రంరెడ్డిని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ..కామారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో గద్దెనెక్కిందని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,అందరికీ సబ్సిడీ అందడం లేదని,ప్రతి మహిళకు ప్రతినెల రూ.2500 పెన్షన్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల్లో నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని,విద్యార్థినీలకు స్కూటీ ఇస్తామని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం చేసిందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామని ఇవ్వలేదని ఆయన అన్నారు.ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్,పైడి ఎల్లారెడ్డి,హైమారెడ్డి,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**ఎస్సై బాలరాజ్..**




**రామయంపేట,డిసెంబర్ 05 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో గ్రామ ప్రజలు ఎన్నికలు జరుపుకోవాలని రామాయంపేట ఎస్సై బాలరాజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రజలు సహకరించాలని ఎవరైనా ఓటర్లకు మభ్యపెట్టడానికి మద్యం, డబ్బు పంపిణీ చేసినా గ్రామంలో ఎలాంటి గొడవలు జరిగిన బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.వాట్సప్ గ్రూపులలో సోషల్ మీడియాలో ఒకరినొకరు విమర్శించుకునే పోస్టులు చేయరాదన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవడానికి గ్రామ ప్రజలు అభ్యర్థులు నాయకులు సహకరించాలన్నారు.ఈ కార్యకమంలో పోలీసు సిబ్బంది పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండలంలో ఘనంగా సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవం

**కామారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం సద్గురు శ్రీశబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవ వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి పాదుకాలకు అభిషేకం చేశారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో సాగాయి.అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని,వచ్చిన భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు.భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికులు,భక్తులు,సేవక బృందం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# సింగరేణి విజన్ డాక్యుమెంట్ 2030-2047 విడుదల

**2030 నాటికి స్వల్ప,మధ్యకాలిక ప్రణాళిక..**
**2047నాటికి దీర్ఘకాలిక ప్రణాళికల రూపకల్పన..**
**2030నాటికి బహుముఖ వ్యాపార విస్తరణలు,**
**భారీ అభివృద్ధి వ్యూహాలు..**
**2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి..**
**మొత్తం5,850 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు..**
**దీర్ఘకాలిక ప్రణాళికలలో 2047..**
**15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు..**
**25 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు..**
**కీలక ఖనిజ రంగంలో ప్రవేశం..**
**అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ఏర్పాటే లక్ష్యం..**
**సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్**






**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విజన్ 2047కు అనుబంధంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా తన విజన్ 2030-2047 డాక్యు మెంట్ ను ప్రకటించింది.హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసి దానిపై స్ఫూర్తిదాయకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు, వివిధ విభాగాల ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తుతో పాటు రాష్ట్ర,దేశ అవసరాలకు అనుగుణంగా కంపెనీని బొగ్గు రంగంతో పాటు ఇతర రంగాల్లోకి పెద్ద ఎత్తున విస్తరింపజేయాలని ప్రణాళికలు రూపొందించిన ట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి భారీ ఎత్తున ప్రణాళికలు తయారు చేశామని దేశవిదేశాల్లో కీలక ఖనిజరంగంలో ప్రవేశించడానికి సింగరేణికి అనుబంధంగా గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు విజన్ డాక్యుమెంట్ లోని స్వల్ప,మధ్య కాలిక ప్రణాళికలో 2030 నాటికి లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాన అంశాలను వివరించారు. సింగరేణి సంస్థ2030నాటికి100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందని, దీని కోసం ప్రస్తుత లీజు ప్రాంతంలోనే కాక,లీజుకు వెలుపల ఉన్న ప్రాంతంలోని కొత్త బ్లాకులను వివిధ రాష్ట్రాలలోని కొత్త బ్లాకులను కూడా చేపట్టాలని నిర్ణయించిందని తెలిపారు.ప్రస్తుత 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదనను 4,400 మెగావాట్లకు పెంచాలని అందుకు అనుగుణంగా కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించిందని, ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2030 నాటికి 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుందని దీనిలో భాగంగా రాజస్థాన్ లో అతి త్వరలోనే 1,500 మెగావాట్లసోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతుందని తెలిపారు.రాష్ట్రంలోని పలు భారీ నీటి జలాశయాల పైన 800మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నదని ఎత్తైన ఓపెన్ కాస్ట్ దంపుల పైన100మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తి కోసం ప్లాంట్లను ఏర్పాటు చేయబోతోందని,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న కంపెనీ తొలి దశలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 250 మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని మణుగూరుకు సమీపంలోని పగిడేరు వద్ద ప్రయోగాత్మకంగా విజయవంతమైన జియో థర్మల్ ప్లాంటు వద్ద 200 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించామని,ఇది కాక ఎఫ్.డి.ఆర్.ఈ హైబ్రిడ్ ఆర్టీసి విభాగాలలో కలిపి మరో 1,500 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలని,700 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం లను వివిధ సోలార్ ప్లాంట్ల వద్ద ఏర్పాటు చేయాలని కూడా ప్రణాళికలు రూపొందించిందని, దీనితో మొత్తం మీద2029 -30 నాటికి సింగరేణి 5.85 గిగా వాట్ల(5,850 మెగావాట్ల) పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో స్పష్టం చేశారు.సింగరేణి సంస్థ కేవలం బొగ్గు, థర్మల్ విద్యుత్,పవన విద్యుత్,సోలార్ విద్యుత్ రంగాలలోనే కాకుండా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించాలని నిర్ణయించిందని,ఈ మేరకు దేశ విదేశాల్లో ఈ రంగంలో గల అవకాశాలను పరిశీలించడం కోసం ప్రఖ్యాత పరిశోధన సంస్థలతో ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుందని రాగి,బంగారం అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందని ఇక ముందు కూడా ఈ రంగంలో దూకుడుగా ముందుకు పోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.దీర్ఘకాలిక ప్రణాళిక-విజన్ 2047లో లక్ష్యాలు కాగా సింగరేణి సంస్థ తన దీర్ఘకాలిక ప్రణాళిక 2047లో అవసరమయ్యే థర్మల్ విద్యుత్తును 5,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును 2815మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ను,1,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను,500 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని,మొత్తం మీద 25 గిగావాట్ల పరిమాణంలో వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో పేర్కొంది. విజన్ డాక్యుమెంట్ లో పేర్కొన్న పలు ఇతర ప్రాధాన్యత అంశాలను వివరించారు. బొగ్గు నుంచి రసాయనాలు, కోల్ గ్యాసిఫికేషన్ ఆధారిత ఉత్పత్తులు సాధిస్తుందని, మూతపడిన గనుల్లో రిక్లేమేషన్ పనులతో పాటు, అక్కడ ఉన్న నీటి వసతులను పంప్డ్ హైడ్రో ప్రాజెక్టుల కోసం వినియోగిస్తుందని, మెటల్ మైనింగ్ రంగంలో అన్వేషణ విభాగపు సేవలు అందిస్తూ అనేక కార్మిక ప్రయోజన, ప్రజాహిత చర్యలతో నూతన టెక్నాలజీకి అనుగుణంగా ఆటోమేషన్ పద్ధతులకు తగిన విధంగా ఉద్యోగులకు శిక్షణలు ఇవ్వడం, ఉద్యోగులకు గట్టి ఆరోగ్య రక్షణ,భద్రత,సంక్షేమ కార్యక్రమాలు,సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాల పెంపుదల, మహిళా ఉద్యోగుల సేవలను ఓపెన్ కాస్ట్,భూగర్భగనుల్లోని కీలక విభాగాల్లో వినియోగించడం వంటి చర్యలను విజన్ డాక్యుమెంట్ లో పేర్కొన్నారు.

# కాపురాల్లో కల్తీ కల్లు చిచ్చు జిల్లాలో జోరుగా కల్తీకల్లు విక్రయాలు

**కామారెడ్డి,డిసెంబర్05(సూర్యరేఖ)**ఈదులు తాళ్లు లేకుండా కళ్ళు గీయకుండా కళ్ళు ఏరులై పారుతుంది.కళ్ళు చుక్క లేకుండానే కెమికల్ తో కల్తీకల్లు తయారుచేసి జోరుగా అమ్ముతున్నారు. ఈకల్లుకు అలవాటు పడిన వారు ఆరోగ్యం క్షీణించడంతో పచ్చని కాపురాలు కూలిపోతు న్నాయి. ఈకల్లుకు బానిసలైన వారిని డ్రగ్స్ కన్నా దారుణంగా పట్టి పీడిస్తోంది.ఒక్కరోజు మందు కల్లు తాగకుంటే పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నారు.కళ్ళు తాగాలని పిచ్చిలో కొందరు డబ్బు కోసం సొంత కుటుంబ సభ్యులపై దాడులకు దిగి చంపిన ఘటనలు ఎన్నో ఉన్నాయి కల్తీ కళ్ళు తయారు చేస్తున్న క్రమంలో ఎటువంటి పరిశుభ్రత పాటించడం లేదు.ఈ క్రమంలో కళ్ళు సీసాలను ట్రేలుపెట్టి తయారుచేసిన కల్తీ కళ్ళు డ్రమ్ములలో ముంచుతారు.దీంతో ట్రేలకు ఉన్న చెత్త చెదారం తోపాటు మట్టి అంతా ఆకల్లులో కలుస్తోంది. అంతేకాక ఈగలు బద్దింకలు అందులో పడటంతో





జాలీలతో బయటకు తీసి అదే కళ్ళును సీసాలో నింపుతున్నారు.దీంతో ఈ కళ్ళు తాగిన వారికి వాంతులు విరోచనాలు కావడంతో పాటు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు.నిత్యవసర సరుకుల ధరలు పెంచినట్లు కళ్ళు సీసా ధరలనుకూడా అమాంతం పెంచేసి వ్యాపారాలు గల్లపెట్టేలను నింపుకుంటున్నారు.అయితే కల్తీ కళ్ళు వ్యాపారానికి అండదండగా వ్యవహరిస్తున్న అప్కారీ శాఖ అధికారులకు నెలసరి ముడుపులు అప్పజెప్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అబ్కారిశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు.కామారెడ్డి జిల్లాలో కృత్రిమ కళ్ళు తయారు చేయడానికి వ్యాపారులు హానికర కెమికల్స్ను వాడుతున్నారు. తాటి ఈత చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లును పెద్దపెద్ద డ్రమ్ముల్లో పోసి బోర్ వాటర్ ను నింపుతారు. పులుపు కోసం నిమ్మ ఉప్పు వైట్ కలర్ కోసం సిల్వర్ వెయిట్ స్వీట్ నెస్ కోసం చక్రిన్ నురుగు కోసం డ్రై ఈస్ట్ కుంకుడుకాయల పేస్టును కలుపుతున్నారు. ఏదో ఒకటి వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది.

## కేకే5 గనిపై నెలకొన్న సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి

**ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్**



**మందమర్రి,డిసెంబర్05(సూర్యరేఖ)** కేకే5 గనిపై నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మందమర్రి ఏరియా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఏరియాలోని కేకే5 గని ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ అధ్యక్షతన గనిపై నిర్వహించిన సమావేశానికి ఏరియా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంది శ్రీనివాస్,గాండ్ల సంపత్ లు మాట్లాడుతూ..నాణ్యమైన హ్యాండ్ గ్లౌజెస్ ఇవ్వాలని,అదేవిదంగా ఎంవీటీసీ నుండి కేకే 5 గనివరకు విపరీతంగా దుమ్ము ధూళితో విధులకు వచ్చే కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసి దుమ్ము లేవకుండా నీళ్లు చల్లించాలని కోరారు.చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో అర్హత ఉన్న ఉద్యోగులకు వాంకోట్ లు ఇవ్వాలని,ఎన్నో సంవత్సరాలుగా ఎస్డీఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించాలని కార్మికులపై మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని అన్నారు.అదేవిదంగా పాల చెట్టు దగ్గర నుంచి గని వరకు గుంతలమాయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేకే 5 గని మేనేజర్ శంబునాద్ పాండేకు కార్మికులతో కలిసి సమర్పించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్,సొట్ట కొండయ్య,జవాజి శ్రీనివాస్,ఇప్ప నరేందర్,గుగులోతు రాంబాబు,గాజె హేమచందర్,భూక్య తిరుపతి,రేకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సరోజ వివేకానంద



**మంచిర్యాల,డిసెంబర్05(సూర్యరేఖ)** విద్యా సేవలకు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇన్స్టిట్యూట్స్ కరస్పాండెంట్ సరోజ వివేకానంద ఇండియా హ్యాబిటాట్ సెంటర్ లో జరిగిన సీఐఐ గ్లోబల్ సమ్మిట్లో ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు.న్యూ ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్లో శుక్రవారం జరిగిన సి గ్లోబల్ సమ్మిట్ 2025లో జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు.ఈ అవార్డు ఆమె విద్యా సేవలకు,నాణ్యమైన బోధన ప్రమాణాల అభివృద్ధికి చేసిన కృషికి దేశ స్థాయి గుర్తింపుగా నిలిచింది.సరోజ వివేకానంద అంకితభావం దూరదృష్టి నాయకత్వం,విద్యార్థుల అభివృద్ధి పట్ల కట్టుబాటు,అధునాతన విద్యా విధానాల అమలులో చూపిన ప్రతిభ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ పురస్కారం ఆమె నైపుణ్యం, కృషి, నాయకత్వానికి నిలువెత్తు ప్రశంస.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..ఇంత మంచి అవార్డు అందుకున్న సరోజ వివేకానంద ను అభినందిస్తూ ఇదే విధంగా మీరు విద్యలో అన్ని విధాలుగా విద్యార్థుల నైపుణ్యతను గుర్తించి ప్రతిభవంతులైన విద్యార్థులను గుర్తించాలని సూచించారు.ఈ అవార్డు కేవలం అంబేద్కర్ ఇన్స్టిట్యూషన్స్ కే కాకుండా యావత్ తెలంగాణలో ఉన్న యాజమాన్యం నిదర్శనంగా తీసుకొని విద్యను వ్యాపారంగా చూడకుండా ప్రతిభావంతులైన పేద విద్యార్థుల అభ్యున్నతికి,వారి ఎదుగుదల కోసమై ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు.

## బాడీబిల్డింగ్ లో రామాయంపేట యువత సత్తా

**- ఐసీఎన్ షోలో పతకాల పంట**
**- పథకాలు సాధించిన వివేక్ వర్ధన్,సాయి వర్ధన్,డాక్టర్ సతీష్**




**రామాయంపేట,డిసెంబర్05 (సూర్య రేఖ)** ప్రతిష్టాత్మక ఐసీఎన్ (ఇంటర్నేషనల్ కాంపి టీషన్స్ అండ్ న్యూట్రిషన్) అంతర్జాతీయ బాడీ బిల్డింగ్ షోలో రామాయంపేట యువకులు సత్తా చాటారు. రామాయంపేట పట్టణంలోని 'ఫైట్ టు ఫిట్' జిమ్ ట్రైనర్ బత్తిని శ్రీకాంత్ ఆధ్వర్యంలోని బృందం,ఇటీవల గోవాలో జరిగిన ఐసిఎన్ పోటీలలో పాల్గొన్నారు.వివేక్ వర్ధన్ అద్భుత ప్రదర్శన కనబరిచి 3 వ స్థానం దక్కించుకోగా,సాయి వర్ధన్ గట్టి పోటీ మధ్య 4వ స్థానంతో తన ప్రతిభను చాటారు.డాక్టర్ సతీష్ అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.శిక్షణ,పట్టుదలతో ఈ స్థాయి విజయాన్ని సాధించిన యువకులను కోచ్ శ్రీకాంత్,రామాయంపేట ప్రజలు అభినందించారు.

# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా



రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# అన్నగారు వచ్చేలా లేరు



నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటిదాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.

# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ''నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలను కుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.

# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం



గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. రామాయణలో సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.



# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,